VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

విశాలాంధ్ర

Regd No. H. 203

సంపుటి 16, సంచిక 62] విజయవాడ 26—5—1966 గురువారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	పేటెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్సిన్ అమోఘ ఔషధము!!! వివరములకు గ్రంథేరఘురామగుప్త అమర జ్యోతి పాడక్ట్స్ మాచాపురం. కర్నూలు డిస్ట్రిక్ట్

మహానాలో ప్రధాని ఇందిరాగాంధీ ఎదుట 50 వేల ప్రజల ప్రదర్శన

కాంగ్రెసు ఎలెక్షన్ కమిటీ ఎన్నికల ఓట్లు వివరాలు

మురార్జీ - సిండికేట్ మిలాఖత్ ?

('విశాలాంధ్ర' ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, మే 25

బొంబాయి ఏ. ఐ. సి. సి. లో కాంగ్రెసు సెంట్రల్ ఎలెక్షన్ కమిటీకి జరిగిన ఎన్నికల ఫలితాలు అనేక కొత్త విషయాలను వెలుగులోకి తెచ్చినట్టు ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

సెంట్రల్ ఎలెక్షన్ కమిటీకి అత్యధిక ఓట్లతోగెలుపొందిన ఘనత ఆర్జించుకొన్న శ్రీ నీలం సంజీవ రెడ్డికి ముఖ్యంగా బెంగాల్ ఆంధ్ర అస్సాం ఒరిస్సా రాష్ట్రాలనుంచి, ఓట్లు పడినట్టు తెలుస్తున్నది. ఆయనకు బెంగాల్ నుంచి 45 ఓట్లు, ఆంధ్ర నుంచి 21 ఓట్లు, ఒరిస్సా నుంచి 9 ఓట్లు, అస్సాం నుంచి 10 ఓట్లు, మైసూరు నుంచి 15 ఓట్లు, ఇతర రాష్ట్రాల నుంచి 13 ఓట్లు లభించినట్టు తెలుస్తున్నది.

దీనినిబట్టి శ్రీ సంజీవ రెడ్డిని, శ్రీ అతుల్యఘోష్, దిఘా మహ్మాయక్, శ్రీ నిజలింగప్ప గట్టిగా బలపర్చినట్లు స్పష్టమవుతున్నది.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ తోడ్పాటుతో పోటీచేసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రాకు మద్రాసునుంచి 45 ఓట్లు, మధ్యప్రదేశ్ నుంచి 20 ఓట్లు, బీహారునుంచి 14 ఓట్లు లభించాయి.

శ్రీ జి. యమ్. సాదిక్‌కు మహారాష్ట్రనుంచి 30 ఓట్లు, రాజస్థాన్‌నుంచి 1½ ఓట్లు, పంజాబ్‌నుంచి 12 ఓట్లు, బీహారునుంచి 11 ఓట్లు, కేరళనుంచి 9 ఓట్లు లభించాయి.

శ్రీ కె. డి. హుసేన్‌యాకు ఉత్తర ప్రదేశ్‌నుంచి 35 ఓట్లు, మద్రాసునుంచి 7 ఓట్లు, బీహారునుంచి 6 ఓట్లు, మహారాష్ట్రనుంచి 6 ఓట్లు లభించాయి.

శ్రీహుజీయ సంపాదించుకొన్న మొదటి ఓట్లకంటే ఒకఓటు తక్కువగా మొదటి ఓట్లను పొందిన డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్‌కు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సి. టి. గుప్తా, కె. హనుమంతయ్య, ఎస్. ఎస్. మిశ్రాకు మొదటిఓటు వేసినవారి రెండవ ఓట్లు లభించడంతో, అయితే స్థానానికి ఆయన గెలుపొందారు.

శ్రీ మాలవీయను శ్రీ కామరాజ్ బలపర్చారని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ మాత్రం తనకు పట్టీ పట్టనట్లు పూరుకొన్నారని, కాగా డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్‌ను శ్రీ ఎస్. కె. పాటిల్ గట్టిగా బలపర్చారని తెలుస్తున్నది.

దీనినిబట్టి శ్రీ సంజీవ రెడ్డిని, శ్రీ అతుల్యఘోష్, దిఘా మహ్మాయక్, శ్రీ నిజలింగప్ప గట్టిగా బలపర్చినట్లు స్పష్టమవుతున్నది.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ తోడ్పాటుతో పోటీచేసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రాకు మద్రాసునుంచి 45 ఓట్లు, మధ్యప్రదేశ్ నుంచి 20 ఓట్లు, బీహారునుంచి 14 ఓట్లు లభించాయి.

శ్రీ జి. యమ్. సాదిక్‌కు మహారాష్ట్రనుంచి 30 ఓట్లు, రాజస్థాన్‌నుంచి 1½ ఓట్లు, పంజాబ్‌నుంచి 12 ఓట్లు, బీహారునుంచి 11 ఓట్లు, కేరళనుంచి 9 ఓట్లు లభించాయి.

శ్రీ కె. డి. హుసేన్‌యాకు ఉత్తర ప్రదేశ్‌నుంచి 35 ఓట్లు, మద్రాసునుంచి 7 ఓట్లు, బీహారునుంచి 6 ఓట్లు, మహారాష్ట్రనుంచి 6 ఓట్లు లభించాయి.

శ్రీహుజీయ సంపాదించుకొన్న మొదటి ఓట్లకంటే ఒకఓటు తక్కువగా మొదటి ఓట్లను పొందిన డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్‌కు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సి. టి. గుప్తా, కె. హనుమంతయ్య, ఎస్. ఎస్. మిశ్రాకు మొదటిఓటు వేసినవారి రెండవ ఓట్లు లభించడంతో, అయితే స్థానానికి ఆయన గెలుపొందారు.

శ్రీ మాలవీయను శ్రీ కామరాజ్ బలపర్చారని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ మాత్రం తనకు పట్టీ పట్టనట్లు పూరుకొన్నారని, కాగా డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్‌ను శ్రీ ఎస్. కె. పాటిల్ గట్టిగా బలపర్చారని తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ విధానాలు నిర్ణయించడంలో ఇప్పుడు ప్రధానపాత్ర వహిస్తున్నట్టు భావించబడుతున్న ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ అశోక్ మెహతా, శ్రీ గుల్జారీలాల్ నందా వంటివారికి ఈ ఎన్నికలలో ఎలాంటి పాత్ర లేకపోవడం గమనార్హమని అభిజ్ఞవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

మొత్తం మీద కాంగ్రెసు సంస్థపై మితవాద శక్తుల పట్టు మరింత బలపడ్డట్టయినదని ఈ ఎన్నికల ఫలితాలు నిరూపిస్తున్నవి.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ వర్గాల మధ్య పరస్పర సహకారంగాని, సమాలోచనలుగాని లేవన్న విషయం మరొకసారి రుజువయింది.

ఇది ఇలా వుండగా, మురార్జీ వర్గం, సిండికేట్ సభ్యులైన అతుల్యఘోష్, ఎస్. కె. పాటిల్, సంజీవరెడ్డిగారు

(మిగతా 6 వ పేజీలో)

'మితవాద ముఠా' కుమ్మక్కు

కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ ఎన్నికపై డాంగే వ్యాఖ్య

బొంబాయి, మే 24

పాలక పార్టీలో "మితవాదశక్తుల గట్టి ముఠా అవతరణ" అని భారత కమ్యూనిస్టు చైర్మన్ శ్రీ ఎస్. ఏ. డాంగే నేడిక్కడ కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఎన్నిక ఫలితం గురించి వ్యాఖ్యానించారు. కాంగ్రెసులో మితవాదులు 'మరింత సమర్థులు'నే విషయం కూడా యీ ఎన్నిక ప్రదర్శించింది అని ఆయన అన్నారు. 'ఎలాంటి నిర్ణయాలు లేకుండా ముగిసిపోయిన సభ' అని ఏ. ఐ. సి. సి సమావేశం గురించి ఆయన వ్యాఖ్యానించారు.

11 వ కృష్ణాజిల్లా వ్యవసాయకార్మిక మహాసభ

పక్కలగడ్డ

మే 30, 31 తేదీలలో

31 వ తేదీ రాత్రి 8 గం॥

గొప్ప బహిరంగసభ

భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు పార్లమెంటు సభ్యులు డాక్టర్ జి. ఎ. అహ్మద్, భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు, ప్రజా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ సర్వర్ పేపయ్య ఎం. ఎల్. ఎ. శ్రీ కోట్లపు సుబ్బారావు, రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ మొదలగు ప్రముఖ నాయకులు ఉపన్యసించెదరు.

31 వ తేదీ రాత్రి సభానంతరం మద్రాసు రవి ఆర్ట్ థియేటర్స్‌వారి (సీత అండ్ నాగమోహనంపార్టీ)"రక్త కన్నీరు" నాటకం ప్రదర్శింపబడును

ప్రతినిధులంతా 30 వ తేదీ ఉదయం 11 గంటలకు పక్కలగడ్డ (పల్లవల్లికి 2 మైళ్ళు) చేరవలెను. గుడివాడ, పామర్రు, విజయవాడ నుంచి పక్కలగడ్డ చేరే బస్సులున్నాయి.

ఇట్లు,
అహ్వానసంఘం.

మైసూరు మహారాష్ట్ర సరిహద్దు సమస్యపై జాప్యానికి నిరసనగా

కౌన్సిగిన్‌తో శ్రీ కౌల్ భేటి

అంతర్జాతీయ పరిస్థితి గురించి సమాలోచన

మాస్కో, మే 24

మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్ నేడు సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్‌తో ఒక గంటసేపు సంభాషించారు.

శ్రీ కౌల్ కోరినమేరకే యీ సమావేశం ఏర్పాటైంది. అంతర్జాతీయ పరిస్థితి, భారత సోవియట్ సంబంధాలు, తాష్కెంటు ఒప్పందం గురించిన సమస్యలూ యీ సమావేశంలో చర్చించబడినట్లు భారత రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు పత్రికలవారికి చెప్పారు.

జూన్ మాసంలో సోవియట్ యూనియన్‌కు వస్తున్న భారత ఆహార శాఖామంత్రి సుబ్రహ్మణ్యం, ప్రణాళికా మంత్రి శ్రీ అశోక్ మెహతాల కార్యక్రమం గురించి కూడా వారు చర్చించారు.

శ్రీ కౌల్ జూన్ నెలలో స్వదేశం తిరిగి వచ్చేస్తున్నారు. 3½ సంవత్సరాల పాటు ఆయన మాస్కోలో భారత రాయబారిగా పని చేశారు. స్వదేశం తిరిగి వచ్చేలోగా ఆయన మంగోలియాకు కూడా వెళ్ళివస్తారు. మంగోలియాలో కూడా భారత రాయబారిగా ఆయనే పని చేస్తున్నారు.

రాజ్యత్రయ సభపై నాజర్ టిటోలకు ప్రధాని సందేశం

త్వరలో శ్రీ దినేష్‌సింగ్ తీసుకపోనున్నట్లు వార్త

కైరో, మే 25

విదేశీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ దినేష్‌సింగ్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నుంచి రాజ్యత్రయసభ విషయమై ఐక్య అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాలకు ఒక సందేశం తీసుకురానున్నారని అరబ్ రిపబ్లిక్ అధికార పత్రిక అల్-అహ్రామ్ తెలిపింది.

యుగోస్లావియా అధ్యక్షులు టిటోతో ఆయన చర్చలు జరిపిన పిమ్మట జూన్ 4 న అరబ్ రిపబ్లిక్ వస్తారని ఆ పత్రిక తెలిపింది.

మే 31న బొంబాయి బంద్‌కు ప్రతిపక్షాల నిర్ణయం

పూనా, మే 24

మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దులోని మరాఠీ ప్రాంతాలను మహారాష్ట్రలో విలీనంచేసి, సరిహద్దు వివాదాన్ని పరిష్కారం చేయాలని డిమాండుచేస్తూ, అఖిలపక్ష మహారాష్ట్ర ఏకీకరణ సమితి ఆధ్వర్యాన నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సమక్షంలో 50 వేలమంది ప్రజలు గొప్ప ప్రదర్శన జరిపారు.

అనంతరం జరిగిన అఖిలపక్ష సభలో ఈ నెల 31 వ తేదీన బొంబాయిబంద్ జరపాలని తీర్మానించబడింది.

నగరంలో ప్రధాని కార్యక్రమాలున్న రెండు ప్రదేశాలుండు యీ ప్రజాప్రదర్శన జరిగింది. ప్రదర్శకులు అమెరు మహారాష్ట్ర ఏకీకరణసమితి కోర్కెలను వివరించే ఒక మెమొరాండం అందజేశారు.

నిరాహారదీక్ష కొనసాగింపు

మరాఠీ సరిహద్దు గ్రామాలను మహారాష్ట్రలో చేర్చాలని కోరుతూ 5 రోజుల క్రితం నిరాహారదీక్ష ప్రారంభించిన నాయకులు తమ సమితి కోర్కెను ప్రభుత్వం మన్నించి ఆ నిర్ణయాన్ని అమలు జరిపేటందుకు ఒక నిర్దిష్టమైన గడువు ప్రకటించే వర్యంతం తమ దీక్షను కొనసాగించాలనే నిర్ణయించారు. వారు ఏకవ్యక్తి కమిషన్ నియమింపబడాలని ప్రభుత్వానికి సిఫారసుచేస్తూ కాంగ్రెస్ కార్యవర్గం చేసిన తీర్మానాన్ని తిరస్కరించారు.

నిరాహార వ్రతం చేస్తున్నవారిలో సుప్రసిద్ధ మహారాష్ట్ర విప్లవవాది నానాపతి బాపట్, మైసూర్ శాసన సభ్యుడు శ్రీ బి. ఆర్. సుక్తాంకర్ వున్నారు.

ముగ్గురు డాక్టరులు యీ రోజు శ్రీ బాపట్ ఆరోగ్యాన్ని పరీక్ష చేశారు. వృద్ధాప్యంలో వున్న ఆయన శరీరస్థితి ఆందోళనకరంగా వుందని ప్రకటించారు.

అఖిలపక్ష సభ : 'బంద్' పిలుపు

నిరాహార వ్రతం నిర్ణయాన్ని బలపరుస్తూ, అఖిలపక్ష కార్యాచరణ సమితి అధ్యర్యాన బహిరంగసభ జరిగింది. ఈ సమితిలో కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ, పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ, బారిపిసాన్ పార్టీ, జనతా అభిపార్టీ, సోషలిస్టు వర్కర్స్ పార్టీ, అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హింద్ మజ్దూర్ పంచాయత్, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధులున్నారు.

ఈ సభకు కమ్యూనిస్టు పార్టీ శాసన సభ్యుడు శ్రీ యస్. జి. పాట్కర్, కె.యన్. జోగ్లేకర్, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందిన శ్రీమతి అహల్యా రంగ్నేకర్, యన్. యన్. పికి చెందిన జార్జి ఫెర్నాండ్, లాల్ నిషాన్ పార్టీ నాయకుడు శ్రీ దత్తా దేశ్‌ముఖ్ ప్రభృతులు హాజరైనారు. మహారాష్ట్ర ఏకీకరణ సమితి సమావేశకర్త శ్రీ భాబూరావ్‌కాలేల్ అధ్యక్షత వహించారు. మహారాష్ట్ర ప్రజల న్యాయమైన కోర్కెలపట్ల తాత్సారం చేసి, నిరాహార వ్రతుల ప్రాణాలతో చెలగాట మాడవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ యీ సభ ఒక తీర్మానం ఆమోదించింది.

రాష్ట్ర ప్రజల న్యాయమైన యీ భాషా విషయపు కోర్కెను పురస్కరించుకొని ఈ నెల 31 వ తేదీన 'బొంబాయి బంద్' జరిపించాలనిహామీ యీసభలోతీర్మానించారు.

ప్రతిపక్ష నాయకులతో ప్రధాని భేటి

పూనా, మే 25

మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు వివాదం గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యీ రోజు ఉదయం ముప్పావు గంటసేపు మహారాష్ట్ర ప్రతిపక్ష నాయకులతో సమాలోచనలు జరిపారు.

సౌహృదమైనంత తొందరలో నేనా సమస్యను పరిష్కరించాలనుకుంటున్నాను. తలపెట్టిన సమస్యను అతిత్వరలో తేల్చివేయడం నా పద్ధతి అని మీరు ఎరుగుదురు. గతంలో యీ విషయం తాత్కారం జరిగిందనే విమర్శలవల్ల ప్రమోజనం యేమీలేదు అని మనం వారితో చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ సంభాషణలో పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్. యం. జోషి, పార్లమెంటు సభ్యుడు శ్రీ నాథ్‌పాయి, పూనా మేయరు బి. డి. కిర్లేదార్, రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. యన్. దులూప్ మొదలైన వారున్నారు.

ఈ సమావేశానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా హాజరైనారు.

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల ఐక్యత

మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ వైఖరిపై శ్రీ జ్యోతిబాసు వివరణ

డార్జిలింగ్, మే 25

పశ్చిమ బెంగాల్‌లో వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా వామపక్షాలు ఐక్యంగా పోటీచేసే విషయమై, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఇతర ప్రతిపక్షాలతో వచ్చే నెల ఆఖరులో చర్చలు ప్రారంభిస్తుందని పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నాయకులు శ్రీ జ్యోతిబాసు గత ఆదివారం నాడు ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

ఉభయ కమ్యూనిస్టుపార్టీలు ఒకే యూనిట్‌గా ఏర్పడే అవకాశం లేదని, అయితే, వామపక్ష ఐక్య సంపుటనలో అవి రెండు నిర్దిష్ట సమస్యలపై కలిసి పని చేస్తుంటాయని అయన వివరించాడు.

చైనా జరిపిన మూడవ అణ్వస్త్ర పరీక్షపై శ్రీ జ్యోతిబాసు వ్యాఖ్యానిస్తూ, అమెరికానుంచి రక్షణకోసం చైనా ఆ పని చేస్తున్నదని, భారతదేశం కూడా అవసరమనుకొంటే అటంబాంబులు తయారుచేసుకొనవచ్చునని అన్నారు.

విజయవాడలో ఒకేచోట రెండు అగ్నిప్రమాదాలు

లబ్బీపేటలో ఆరు ఇళ్లు దగ్ధం

విజయవాడ, మే 25

విజయవాడ లబ్బీపేటలో పెట్రోల్‌బంకు సమీపంలో నేటి మధ్యాహ్నం సుమారు 1-30 గంటలకు అగ్నిప్రమాదం సంభవించి ఆరు యిళ్ళు దగ్ధమయ్యాయి.

దగ్ధమైన ఇళ్ళలో మొత్తం 36 కుటుంబాలు జీవిస్తున్నాయి.

ఒక పెంకుటిల్లుకుకూడా నిప్పంటుకొన్నది. అయితే అగ్నిమాపకదళాలు మంటలను అదుపులోకి తేగలిగాయి.

లబ్బీపేటలో తిరిగి నేటి సాయంత్రం సుమారు 4-30 గంటలకు రొట్టెలఅంజయ్యగారి యింటికి నిప్పు అంటుకొనగా, ప్రక్కనవున్న శివానందయ్య ఇండస్ట్రీస్ పరిధాలు హుటాహుటీగా వెళ్ళి మంటలను ఆర్పివేశారు.

కోసిపూర్ గన్‌ఫ్యాక్టరీలో తిరిగి పని ప్రారంభం

కలకత్తా, మే 25

కోసిపూర్ గన్ ఫ్యాక్టరీని యీ రోజు తిరిగి తెరిచారు.

ఈఫ్యాక్టరీ ప్రాంతంలో పరిణామాలు జరిగిన పరిణామంగా, శనివారంనాడు దీనిని మూసివేశారు.

భారత్‌కు సోవియట్ ఎరువుల సరఫరా

ఉభయ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య సంప్రదింపులు జయప్రదంగా సమాప్తి

న్యూఢిల్లీ, మే 25

సోవియట్ యూనియన్ నుంచి భారతదేశం భారీ ఎత్తున ఎరువులను దిగుమతి చేసుకొనడానికి నేడిక్కడ ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్, సోవియట్ వర్తక ప్రతినిధుల మధ్య జరిగిన సంప్రదింపులలో అంగీకారం కుదిరింది.

14 వేల టన్నుల పొటాష్ ఎరువులను, 11,500 టన్నుల యూరియాను భారతదేశానికి ఎగుమతి చేయడానికి సోవియట్ అంగీకరించింది.

అంగీకారం కుదిరిన మేరకు ఎరువులు సత్వరమే రాగలచ్చునని భావించబడుతూంది. దిగుమతులు ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ ద్వారా జరుగనున్నవి.

భారత దేశానికి సోవియట్ యూనియన్ పొటాష్, నైట్రోజన్ ఎరువులను ఎగుమతి చేయడం ఇదేమొదటిసారి. రానున్నసంవత్సరాలలో ఎరువుల సరఫరా పెరగవచ్చునని భావించబడుతున్నది.

గతంలో సోవియట్‌యూనియన్‌తో జరిగిన ఒప్పందం ప్రకారం 1,60,000 టన్నుల అమ్మోనియా సల్ఫేటు ఎరువులను భారతదేశానికి సరఫరా చేయవలసివున్నది

మరొక పెకింగ్ ముఖ్యునిపై విమర్శ

చైనా పార్టీ విధానాలను వ్యతిరేకిస్తున్నట్లు దూషణ

హాంకాంగ్, మే 25

పెకింగ్ మున్సిపల్ కమ్యూనిస్టుపార్టీ కమిటీ ప్రచార శాఖాధికారి లీ.టీ పార్టీ వ్యతిరేక, సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు నేడు పెకింగ్ రేడియో విమర్శించింది.

లీ.టీ. మార్క్సిజాన్ని రివిజనిజాన్ని కలబోయడం ద్వారా ప్రజలను ప్రక్కదారిపట్టించడానికి, కొద్దిమంది పార్టీ వ్యతిరేక శక్తులను సంరక్షించడానికి ప్రయత్నించకుండా క్వాంగ్‌మింగ్ దినపత్రిక రాసిన వ్యాసాన్ని ఈ రేడియో ఉదహరించింది.

ఛైర్మన్ మావోసేటుంగ్ ఆలోచనా ధోరణిని "ఇతరుల చెవ్వు చేతలను అనుసరించి నడుస్తూ సంయోగ పతకంతో ఒక పతకం(ప్రకారం"వ్యతిరేకించినందుకు కొంత కాలంక్రితం తీవ్ర విమర్శకు లోనైన పూహాన్, బూచింగ్‌పో లియావోమోషాలను సమర్థించడానికి పూనుకొనడమే లీ.టీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను ప్రత్యక్షీకరింప చేస్తున్నదని ఈ పత్రిక రాసింది.

పీపుల్స్ డైలీ దినపత్రిక మాజీ ప్రధాన సంపాదకుడూ, పెకింగ్‌పార్టీ కమిటీ కార్యదర్శి అయిన టింగ్‌పోతో లీ.టీ కృతికలపుకున్నాడని ఈ పత్రిక రాసింది. టింగ్‌పో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నాడని ఇంతవరకు చైనా కమ్యూనిస్టుపార్టీ వార్తాపత్రిక విమర్శించింది.

చైనా పార్టీ విధానాల గురించి అంతరంగిక పోరాటం మరికొంత ముందుకు పోయినట్లు లీ.టీ ప్రస్తుతం సాగుతున్న దాడి స్పష్టం చేస్తున్నది.

పెకింగ్‌పార్టీ కమిటీ ఆధ్వర్యాన ఉన్న అధికార వార్తా పత్రికలు ఫ్రంట్ లైన్, పెకింగ్‌డైలీ, పెకింగ్ ఈవెనింగ్ న్యూస్ పత్రికలు ప్రజలకు నమ్మకద్రోహంచేసి 1961నుంచి పార్టీవిధానాలకు వ్యతిరేకంగా బూర్జాయింగ్‌మింగ్ దినపత్రిక తిరిగి దూషించింది.

ఈ ఏడాది భారత్‌కు 1500 రష్యా ట్రాక్టర్లు

న్యూఢిల్లీ, మే 25

ఈ సంవత్సరాంతంలోగా భారతదేశానికి 1500 సోవియట్ ట్రాక్టర్లు దిగుమతి అవుతున్నాయి. ఒక భారతీయసంస్థ ఈ ట్రాక్టర్ల కొనుగోలు విషయమై మాస్కోలో సంప్రదింపులు జరుపుకున్నదని టాస్ వార్తాసంస్థ నేడిక్కడ ప్రకటించింది.

ఎ. పి. టి. యు. సి. అనుబంధ సంస్థల జమా ఖర్చులు

ఈ నెలాఖరులోగా కార్మిక సంఘాలరిజిస్ట్రార్‌కుపంపాలని ప్రధాన కార్యదర్శి ప్రకటన

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, మే 25

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్‌కు అనుబంధంచేయబడిన కార్మిక సంఘాలన్నీ తమ తమ యూనియన్ రిటరన్సును మే 31 వ తేదీలోపుగా కార్మిక సంఘాల రిజిస్ట్రారుకు పంపవలసిందిగా ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ సత్యనారాయణ రెడ్డి నేడిక్కడొక ప్రకటనలో కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

"1965 ఏప్రిల్ 1వ తేదీనుంచి 1966 డిసెంబరు 31వ తేదీకరకు 9 మాసాలయూనియన్ రిటరన్స్‌ను రిజిస్ట్రారుకు పంపించారి. ఇంతవరకు యూనియన్ రిటరన్స్‌పంపనివారిందరు కార్మిక సంఘాలకు రిజిస్ట్రారు సంతకాయుక్త నోటీసులు పంపిస్తున్నారు. సంతకాయుక్త నోటీసులు అందిన కార్మిక సంఘాలన్నీ కార్మిక సంఘాల రిజిస్ట్రారుకు వెంటనే కారణాలను తెల్పుతూ, 15 రోజుల గడువు యివ్వవలసిందిగా కోరారి. ఇటీవల జరిగిన ఎ. ఐ. టి. యు. సి., ఎ. పి. టి. యు. సి. మహాసభల కార్యక్రమాలవల్ల యూనియన్ రిటరన్సును సమర్పించలేకపోయామని తెలియచేయగా, గడువును పొడిగించమని రిజిస్ట్రారు అమోదం అందిన 15 రోజుల లోపుగా రిటరన్సును పంపారి. అలా పంపక కార్మిక సంఘాల రిజిస్ట్రేషను కోల్పోయిన కార్మిక సంఘాల రిజిస్ట్రేషను ఎలాంటి పరిస్థితులలోను పునరుద్ధరించబడదు" అని శ్రీ సత్యనారాయణరెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

ఎ. పి. టి. యు. సి. కార్యవర్గ సభ్యులంతా వెంటనే కదలియూనియన్ రిటరన్సును పంపించడానికి ప్రత్యేకంగా కృషి చేయాలని ఆయన తన ప్రకటనలో కోరారు.

భారత్‌లో 10 లక్షలమంది పట్టుభద్రులు

న్యూఢిల్లీ, మే 25

భారతదేశంలో 10 లక్షలమంది పట్టభద్రులు, 2 లక్షల 20 వేలమంది యం. ఎ. లున్నారని ఇటీవల జరిగిన సర్వే తెలియజేసింది.

ఈ వివరాలను ప్రభుత్వ పత్రిక యోజన ప్రచురించింది.

అస్సాం, హ్యూమానిటీస్‌లో శిక్షణ పొందినవారి సంఖ్య వివరాలు ఈ దిగువ తెలుపబడినాయి.

బి. కామెలు 1,70,000, యం. కామెలు 22,000, యస్.యస్. బి. లు, 150,000, యస్. యస్. యం. లు 1,000 బి. ఇడి.లు 2,00,000,యం.ఇ.డి.లు 6,000, పి. హెచ్. డి. లు 4,000 మంది వున్నారని ఆ సర్వే తెలిపింది,

యం. ఏ. లలో ఆర్థిక శాస్త్రాన్ని అభ్యసించినవారు 46,000, చరిత్రలో 30,000, హిందీలో 30,000, ఇంగ్లీషులో 25,000, రాజకీయాలలో 25000 మంది శిక్షణ పొందారని తెలిసింది.

తూర్పు పాక్ సరిహద్దుల్లో :

భారత గస్తీ దళంతో మిజో విద్రోహుల సంఘర్షణ

17 మంది సాయుధ మిజో తిరుగుబాటుదార్ల వధ

షిల్లాంగ్, మే 25

భారత సరిహద్దు రక్షణబలగాలకూ, మిజో విద్రోహులకూ ఈ నెల 16, 17 తేదీలలో తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని మూర్వారా, దెమాగిరి మధ్య జరిగిన భారీ సంఘర్షణలో 15 మంది మిజో విద్రోహులు వధించబడినట్లు నేడిక్కడికి ఆలస్యంగా అందిన అధికార వర్తమానం తెలుపుతున్నది.

ఈ పోరాటంలో గణనీయమైన సంఖ్యలో విద్రోహులు మరణించారు. కొంత మంది మిజో విద్రోహులు గాయపడినట్లు ఈ వార్తలు తెలుపుతున్నాయి.

మిజో తిరుగుబాటుదార్లు మోర్టార్లు, తేలికరకం మరణపాకులు, రైఫిళ్ళతో సాయుధులై భారత గస్తీదళాన్ని చుట్టుముట్టి భారీ ఎత్తున కాల్పులకుదిగారు. భారతరక్షణదళాలు వీరిపై తిరుగు కాల్పులు జరిపి తీవ్రనష్టం కలుగచేసింది.

మరునాడుకూడా భారత భద్రతా దళాలకూ మిజో తిరుగుబాటుదార్లకు మధ్య చెదురు మదురుగా కాల్పులు కొనసాగుతూనే వున్నట్టు ఈ వార్తలు తెలుపుతున్నాయి. చివరకు మిజో విద్రోహులు గత్యంతరంలేక తమ పోయినవారి శవాలను వదలిపేసి సమీపంలోని దట్టమైన అరణ్యాలలోకి పారిపోయారు, అయితే గాయపడిన వారిని మాత్రం తీసుకవెళ్ళగలిగారు. మిజోవిద్రోహుల వద్దనుండి కొన్ని ఆయుధాలను, కొంత మందుగుండు సామగ్రినీ మన సైనికులు వశం చేసుకున్నారు. మన సైనికులకు ఎట్టినష్టమూ సంభవించలేదు.

ఇదే ప్రాంతంలో ఈ వారంరోజులో జరిగిన మరొక సంఘర్షణలో ఇద్దరు మిజో నాయకులు మరణించారు. ఈ పోరాటానంతరం మిజో విద్రోహులు అరణ్యాలలోకి పారిపోయారు. ఈ పోరాటంలో కూడా భారత సైనికులకు ఎట్టినష్టమూ సంభవించలేదు.

నిషేధించబడిన మిజో జాతీయ సంఘపు సభ్యులుగా అనుమానించబడిన వారిని ఏరివేయడానికి బంగ్లాదేశ్ ప్రాంతానికి అదనపుబలగాలను హుటాహుటీతరలించారు.

ఈ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ జట్లు జట్లుగా సంచరిస్తున్న మిజో విద్రోహులను మన భద్రతా బలగాలు తరిమి కొట్టాయని ఈ వార్తలు తెలుపుతున్నాయి. మొత్తంలో రక్షణ చర్యలను కట్టుదిట్టం చేశారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 25

ఈ రోజు మధ్యాహ్నం 3-00 గంటలకు విజయవాడలో ఉష్ణోగ్రత 119 ఫారిన్ హీట్ డిగ్రీలు ఉంది

ఉగాండాలో మితవాద తిరుగుబాటు వైఫల్యం

మాజీ అధ్యక్షుని అరెస్టు

కంపాలా, మే 24

ఉగాండాలో తిరుగుబాటు చేసిన బుగాండా రాజు సర్ ఎడ్వర్డు ఫెడరిక్ ముటేశాను ఉగాండా సైనిక దళాలు అరెస్టుచేసినట్టు తెలుస్తున్నది.

బుగాండా రాజు నివసిస్తున్న భవనం ఇప్పుడు సైనికబలాల ఆధీనంలో వున్నదట.

సర్ ఎడ్వర్డ్ ఫెడరిక్ ముటేశా మాజీ బ్రిటిషు సైనికాధికారి. ఆయన వయస్సు 41 సంవత్సరాలు.

ఉగాండాకు స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట, సర్ ఎడ్వర్డ్ ఫెడరిక్ ముటేశా అధ్యక్షులుగాను, డాక్టరు మిల్టన్ ఒబోటే ప్రధానిగాను ఎన్నికయ్యారు.

అయితే గత మిణిపరిలో సర్ ఎడ్వర్డ్ ఫెడరిక్ సామ్రాజ్య వాదులతో కలసి, కుట్ర శ్రీ కె. యన్. దులూప్ మొదలైన వారున్నారు.

ఈ సమావేశానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా హాజరైనారు.

కుట్ర తీవ్రమవుతున్నదని త

విశాలాంధ్ర

ప్రతిపక్షాలపై కామరాజ్ విసుర్లు

కాంగ్రెసు నాయకులకు నేడు ఒకే ఒక లక్ష్యం ఉన్నది. రానున్న జనరల్ ఎన్నికలలో తిరిగి తమ అధికారాన్ని ఎలాగు స్థాపితం చేసుకోవాలనేదే ఆ లక్ష్యం.

ఈ లక్ష్యసాధనకై వారెన్నో పద్ధతులను అవలంబిస్తున్నారు. తమపార్టీ ఒక్కటే దేశానికి సుస్థిర ప్రభుత్వం చేకూర్చగల పార్టీ అనీ, ప్రతిపక్షపార్టీలు గెలిస్తే దేశానికి అరాజకం ప్రాప్తిస్తుందని బెదిరించటం ఇందులో ఒక పద్ధతి. ఎట్టి సిద్ధాంత ప్రాతిపదిక లేకుండా, కాంగ్రెసును ఓడించాలనే వ్యతిరేక లక్ష్యంతో వామపక్షాలవారు ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవటం అవకాశవాదమంటూ ఆరోపించడం మరొకపద్ధతి. కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ ఈ ఆరోపణను పదే పదే చేస్తున్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దాదాపు ఇరవై ఏండ్లుగా కాంగ్రెసు అవిచ్ఛిన్నంగా పరిపాలిస్తున్నది. ఈ పరిపాలన ఫలితంగా ప్రజల మౌలిక సమస్యలైన ఆహారం, విద్య, ఉపాధి, గృహవసతివంటి సమస్యలేవీ పరిష్కారం కాలేదు. సోషలిస్టు లక్ష్యాన్ని జపిస్తూ, తద్విరుద్ధమైన పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రభుత్వంనిర్మిస్తున్నది. ధనికదరిద్ర వ్యత్యాసాలు తగ్గకపోగా రోజు రోజుకు పెరుగుతున్నాయి. అవినీతి, లంచగొండితనం, ఆశ్రిత పక్షపాతం వంటి అవలక్షణాలు, ప్రభుత్వ యంత్రాంగంలో జీర్ణించుకు పోయాయి. పాలకవర్గపార్టీ నిత్య పరిపాలనా వ్యవహారాలలో జాడ్యం కలిగించు కొనటంవల్లనే ఈ అనర్థం దాపురించింది.

కనుక, దేశ వ్యాపితంగా కాంగ్రెస్ గుత్తాధికారాన్ని బద్దలు చేసి, వీలైనన్నిరాష్ట్రాలలో ప్రత్యామ్నాయంగా ఐక్య సంఘటన ప్రభుత్వాలు ఏర్పరచాలనేలక్ష్యాన్ని వామపక్ష పార్టీలు చేపట్టాయి.

ఈలక్ష్యంచేపట్టడంలో అధికార కాంక్షమిసహామరో ఆశయం ప్రతిపక్షాలకులేదని కామరాజ్ పదేపదే ఆరోపించటంపూర్తిగా అర్థరహితం. గాజుకొంపలోనివసించే వ్యక్తిఇతరులపై రాళ్ళు రువ్వరాదనే సూక్తి ననుసరించి కామరాజ్ లాంటి వాళ్ళపై ఆరోపణ అసలే చేయరాదు. ఏమంటే ఎలాగైనా తిరిగి రాజకీయాధికారాన్ని చేపట్టాలనే కాపట్యం మినహా కాంగ్రెసు పార్టీకి నేడువేరే లక్ష్యమేమున్నది? అట్టి కాంగ్రెసు సంస్థకు అధ్యక్షులు శ్రీ కామరాజ్.

కాంగ్రెసులో సిద్ధాంత ఐక్యత లేదని కామరాజ్ అంగీకరిస్తున్నారు. శ్రీ కె.డి. మాళవీయవంటి ప్రజాతంత్రవాది మొదలుకొని మురార్జీదేశాయి వంటి పచ్చి అభివృద్ధినిరోధకవ్యక్తిపరకూ వేర్వేరు రంగులవారుకాంగ్రెసులో ఉన్నారు. ఇట్టి విభిన్న ధోరణులు కలవారందరూ ఒకే సంస్థలో ఉండగాలేనిది వేర్వేరు వామపక్షాలవారు తమలో తాము ఎన్నికల ఒప్పందాలు చేసుకోవటంలో కామరాజ్‌కు ఎందుకు ఆశ్చర్యం కలగాలి? అందులో అవకాశవాదం ఎందుకు కనిపించాలి?

మితవాద, మతవాద శక్తులతో వామపక్షాలవారు సర్దుబాట్లు చేసుకుంటున్నారనేది కామరాజ్ ఆరోపణలలో మరొకటి. కాగా కామరాజ్ స్వయంగాచేస్తున్న పనేమిటి? బీహార్‌లో జనతా పార్టీకి చెందిన రాంఘర్ రాజాను,ఆయన అనుచరులను కాంగ్రెసులో చేర్చుకోటానికి కామరాజ్ ఇటీవలనేఅనుమతించాడు. ఇదే రాంఘర్ రాజా గత సంవత్సరం బీహార్‌లో జరిగిన ఆహారాందోళన సందర్భంలో కాంగ్రెసు వ్యతిరేక వైఖరిని అవలంబించాడు.

వామపక్షపార్టీలతో ఎన్నికలసర్దుబాట్లు చేసుకోవాలనిసైతం యత్నించాడు. ఒకప్పుడు స్వతంత్రపార్టీలో చేరిన వ్యక్తి ఇతడు.

ఇట్టి వ్యక్తులు, శక్తులు కాంగ్రెసులో చేరితే అది పవిత్రకార్యమట! ప్రతిపక్షాలవారిలో ఒప్పందంచేసుకున్నప్పుడు మాత్రం అది అపవిత్రమౌతుందా? కేరళలో తిరుగుబాటు కాంగ్రెసువారిని తిరిగి అధికారపార్టీలో చేర్చుకోటానికి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి.

పేరుకు స్వతంత్రపార్టీలో చేరకపోయినా, అదే రాజకీయ సిద్ధాంత ప్రాతిపదిక కలవారు కాంగ్రెసు నాయకత్వంలో ఎంతమందిలేరు? అసలువారి సంఖ్యే,నాయకత్వంలో హెచ్చుగా ఉన్నది. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘానికి జరిగిన ఎన్నికలలో ఈ వర్గం అదనపు బలాన్ని కూడా పుంజుకున్న విషయం విదితం.

గత నాలుగునెలలుగా వివిధ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దిగజారుడు విధానాలను అవలంబిస్తున్నది. పాటిల్, మొరార్జీలాంటివారు ఏ మితవాద విధానాలకు చిహ్నంగా ఎంచబడుతున్నారో. దాదాపు అవే విధానాలను ఇందిరాగాంధీ, కామరాజ్‌లు అనుసరిస్తున్నారు. కనుకనే ఇటీవల కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలోనూకేంద్రఎన్నికల సంఘంనూ, మితవాద శక్తులు బలం పుంజుకున్నాయి.

ఐనా శ్రీ కామరాజ్, ఇందిరాగాంధీలు తాము సోషలిస్టు పథం నుండి పెడమార్గంపట్ట లేదంటూ నిరంతరం ప్రజలను మోసపుచ్చటానికి యత్నిస్తునే ఉన్నారు.

ఈ పరిణామా లన్నింటిలోను ఒకఅంశంవ్యక్తమౌతున్నది. గుత్తవర్గాలకు, మితవాద శక్తులకూకాంగ్రెసునాయకత్వంలో బలం పెరుగుతున్నది. వీరిఅండదండలులేకపోతే రానున్న ఎన్నికలలో గెలవలేమనే ఉద్దేశంతోవీరినిసంతృప్తిపరచే విధానాలను కాంగ్రెసు నాయకత్వం అనుసరిస్తున్నది.

కాంగ్రెసు పెద్దపల, స్వతంత్ర పార్టీ జనసంఘంవంటి పూర్తి మితవాద, మతవాద పార్టీలు వ్యవహరిస్తున్నమాట నిజమే. కాగా నేటి ఎన్నికలపోరాటం అంతా ఇటు కాంగ్రెసుకూ, అటు మితవాద మితవాద పార్టీలకే పరిమితమైనట్లుచిత్రించటంపూర్తిగా అసందర్భం.

కాంగ్రెసు స్థానే రసీసం కొన్ని రాష్ట్రాలలో వామపక్ష ప్రభుత్వాలు ఏర్పడే అవకాశం, పెక్కు రాష్ట్రాలలో వామపక్షాలపై పుంజుకువచ్చే అవకాశం నేడు స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ వాస్తవాన్ని కప్పిపుచ్చడానికే కామరాజ్‌పై విధంగా ఉద్దేశపూర్వకమైన దుష్ప్రచారం చేస్తున్నాలు.

వామపక్ష పార్టీల అనుచర వర్గంలోనూ, ప్రజానీకంలోనూ గందరగోళం కల్పించటానికి గాను వామపక్షాల వారు అవకాశ ఒప్పందాలు చేసుకుంటున్నారంటూ కామరాజ్ ఆరోపిస్తున్నాడు. దొంగ తాసుగాక మరెవరో దొంగఐనట్లు పొలికేకలు పెట్టి మందలో గలసి తప్పించుకోటానికి యత్నించే పద్ధతిలో ఈ వ్యవహారం సాగుతున్నది.

వామపక్ష ప్రతిపక్షాలకు రాజకీయ సిద్ధాంత విభేదాలున్నమాటనిజమే. కాని కాంగ్రెసు నాయకత్వంలోని వివిధ వర్గాలలో నున్నవిభేదాలకంటెఇవితీవ్రమైనవి కావు. కనుక కనీస కార్యక్రమ ప్రాతిపదికపై ప్రతిపక్ష పార్టీలు తమలోతాము అంగీకారానికి రావటం అసాధ్యం కాదు.

అవాచకానికి, దేశానికీ మధ్య అడ్డుగోడగాకాంగ్రెస్ నిలుస్తున్నట్లు ఈ అడ్డుగోడ తొలగిపోతే అవాచకం, సైనిక నియంతృత్వం తప్పదన్నట్లు ప్రజలను భయభ్రాంతులను చేయటానికి కామరాజ్ విఫలయత్నం చేస్తున్నాడు.

ఈ వాదన పూర్తిగాఅసత్యం. కాంగ్రెసుపార్టీ విధానాల ఫలితంగానే దేశంలో పెక్కుచోట్ల క్షామపరిస్థితు లేర్పడుతున్నాయి. ఇవే అవాచకానికిత్రోవతీస్తున్నాయి మితవాద, మతవాద శక్తులు బలపడటానికీ, విదేశీ, స్వదేశీ గుత్తవర్గాల కబంధ కౌగిలి దృఢతరం కావటానికి కాంగ్రెసుపార్టీ విధానాలే మూలకారణం.

కాంగ్రెసు నాయకత్వంయొక్క పెత్తందారీ ధోరణుల ఫలితంగా నిజాయతీగల పెక్కుమంది కాంగ్రెసువాదులు సంస్థనుండి బహిష్కరించబడుతున్నారు. నిన్నమొన్నటి వరకు పశ్చిమబెంగాల్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడైన శ్రీ అజయ్ ముఖర్జీ నేడు కాంగ్రెసునువదలి, వేరేసంస్థను ఏర్పరచారు. అజయ్ ముఖర్జీని కాంగ్రెసునుండి బహిష్కరించటానికి మూలకారకుడైన అతుల్యఘోష్ కాంగ్రెసు ఎన్నికల కమిటీలో, స్థానం సంపాదించుకున్నాడు. ఇదంతా శ్రీ కామరాజ్ చేస్తున్నపనే. ఎన్నికలలో గెలవటానికి అంగబలం, అర్థబలం, అధికారబలాలను సమకూర్చుకోగల ముఠాల నాయకులందరినీ చేరుస్తూ, ఆ ముఠా నాయకుల పెత్తందారీతనానికి బలిఐనవారిని బహిష్కరిస్తూ. మరొకవైపున సోషలిజం, ప్రజాశ్రేయస్సు అనే మాటలద్వారా ప్రజలను మోసపుచ్చాలని కామరాజ్ లాంటివారు యత్నిస్తున్నారు.

కాంగ్రెసు నాయకత్వంయొక్క ఈమోసపు ప్రచారాన్ని గ్రహించలేనంత అజ్ఞానంలో నేడు ప్రజలు లేరు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశంపై సంప్రతింపులు

న్యూఢిల్లీ, మే 24

ఈ సంవత్సరం చివరలో జరుపాలనుకుంటున్న కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి సంబంధించిన ప్రాథమిక చర్చలపై కామన్వెల్తు సెక్రటేరియట్ ప్రధాన కార్యదర్శి భారత ప్రభుత్వంపద్య సంప్రదింపులు జరుగుతున్నయని అధికార ప్రతినిధి ఒకరు యిక్కడ తెలియ చేశారు.

రొడీషియా స్వాతంత్ర్య సంక్షోభాన్ని గురించి, జూలైలో దర్బంపదానికి జరుపాలన్న యీ మహాసభ వచ్చే ఆరురాలు కాంపరకూ వాయిదా పడవచ్చునని లండన్ నుండి గతవారం వచ్చిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

ఈ సమస్యపై భారత ప్రభుత్వం తన అభిప్రాయాలను యింకా తెలియ చేయలేదని యీ ప్రతినిధి అన్నారు. రొడీషియా సమస్యను చర్చించడానికి గత జనవరిలో లాగోస్ సమావేశానికి, హాజరయిన కామన్వెల్తు ప్రధానులు, జూలైనాటికి యీ తిరుగుబాటు అంతంకాకపోతే, యింకొక సమావేశం జరుపాలని అంగీకరించారు.

రొడీషియా సమస్యకు పరిష్కారమార్గం కనుగొనడానికి బ్రిటన్, రొడీషియాల అధికారులు మధ్య సంప్రదింపులు జరుగుతున్న దృష్ట్యా యీ మహాసభ వాయిదా పడాలని బ్రిటన్ కోరుతున్నట్లుగూడా లండన్‌నుండి వచ్చే వార్తలద్వారా తెలుస్తున్నది.

జూన్ మొదటివారంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ మద్రాసునుసందర్శిస్తారు.

* * *

ఈనెల 23న పార్లమెంటు సభ్యుడు శ్రీఎస్ శ్రీకంఠన్‌నాయర్, ఆయన సతీమణి హైద్రాబాద్ వచ్చారు.

కేరళ తిరుగుబాటు కాంగ్రెసుకు రాష్ట్ర కాంగ్రెసు ఆహ్వానం

శ్రీ చండీ వెల్లడి

ఎర్నాకుళం, మే 24

వచ్చేసాధారణ ఎన్నికల అనంతరం, కేరళలో కాంగ్రెసు ప్రభుత్వాన్ని యేర్పాటు చేయడానికి కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కృత నిశ్చయంతో పని చేస్తుందని, ప్రధాన కార్యదర్శి శ్రీ సి. యం. చండీ నేడిక్కడ పత్రికల వారితో ప్రసంగిస్తూ అన్నారు.

బొంబాయిలో జరిగిన ఏ. ఐ. సి. సి. మహాసభకు, కేరళప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ కె. సి. అబ్రహాం, కార్యదర్శి శ్రీ చండీ, శ్రీ బాబా హాజరయి నేటి సాయంత్రం యిక్కడకు వచ్చారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీని ఏకాకిని చేయడానికి, కాంగ్రెస్ సంస్థ నుండి విడిపోయిన వారితో సహా యెక్కువ మంది ప్రజలను ఆకర్షించడానికి తాము ప్రయత్నిస్తామని శ్రీ చండీ అన్నారు.

కాంగ్రెస్ సంస్థలో చేరాలన్న కోర్కెను వెల్లడించిన తిరుగుబాటు కాంగ్రెస్ వారిపట్ల యేమీ వివక్షత చూపింప బడదనీ, యితర కాంగ్రెస్ వారి మాదిరిగానే, వారూ కాంగ్రెస్ సంస్థలో పనిచేయడానికి అవకాశం కల్పింపబడుతుందని శ్రీ చండీ అన్నారు.

కాంగ్రెస్‌లోనికి తిరిగి చేరే తిరుగుబాటు కాంగ్రెస్ వారిమీద యెలాంటి క్రమశిక్షణా రాహిత్య చర్యలు తీసుకోబడవని ఆ యన అన్నారు.

బొంబాయిలో కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు ప్రధానిని, కామరాజ్‌ను కలుసుకొని 90 నిముషాలపాటు చర్చలు జరిపారని వచ్చే సాధారణ ఎన్నికలకు సంబంధించి చర్చలు జరిగాయని ఆయనఅన్నారు.

ఏ పార్టీలోనూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పొత్తుగానీ, అవగాహనగానీ పెట్టుకోదనీ, మిశ్రమ ప్రభుత్వానికి కాంగ్రెసు పార్టీ సన్నద్ధంగా లేదని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నాంలో

5 మాసాల్లో 1,14,000 శత్రుసైనికుల నష్టం

వియత్కాంగ్ విజయాలపై విముక్తిసంఘటన ప్రకటన

హనోయ్, మే 24

1965 నవంబర్‌లో ప్రారంభించి, యీ సంవత్సరం మార్చి మాసాంతానికి, దక్షిణ వియత్నాంలో వియత్కాంగ్ పక్షం, సైగాన్ ప్రభుత్వానివి, అమెరికావారివి వారి యితర ఉపగ్రహ రాజ్యాలవి కలిపి మొత్తం 1,14,000 సైన్యాన్ని నష్టపరచింది. ఇందులో చనిపోయిన వారూ, గాయపడినవారూ, ఖైదీలుగా చిక్కిన వారుకూడా వున్నారు.

వియత్కాంగ్ పక్షం యీ 5 మాసాల్లో, శత్రువుల 30 సైనిక పటాలాలను పూర్తిగా రద్దుచేసిపెట్టింది. 1,440 విమానాలను కూల్చివేయడమో, తీవ్రంగా నష్టపర్చడమో జరిగింది. 27 యుద్ధ నౌకలూ, గన్‌బోట్లనూ ముంచివేసింది. ఈ సమాచారాన్ని దక్షిణ వియత్నాం విముక్తి సంఘటన కార్యాలయం యీరోజు అధికారికత్వా ప్రకటించింది.

దానాంగ్ 'కి' సేనల వశం

సైగాన్, మే 24

సైగాన్ ప్రభుత్వం పై వారం రోజుక్రితం దానాంగ్‌లో ప్రారంభమైన తిరుగుబాటు సమసిపోయింది.

తిరుగుబాటు దారుల కాల్పులకు గురై ఖాళీచేసిన విమానాశ్రయంలోకి అమెరికన్ జట్ విమానాలు తిరిగి వచ్చాయి.

ప్రభుత్వం నగరంలో కర్ఫ్యూ కొంత సడలించింది. దుకాణాలు తెరిచారు. పౌరజీవితం యథాస్థితికివస్తున్నట్లున్నదని యిక్కడి పత్రికాసంవాదం అంటింది.

గత వారం రోజుల పోరాటంలో 76 మంది పౌరులు మరణించినట్లు, 420 మంది గాయపడినట్లు సైగాన్ ప్రభుత్వ అధికారుల అంచనా.

సైగాన్‌లో బూటకపు ప్రజాసభ

ప్రజల, సైనిక బలగాల జాతీయ కాంగ్రెస్‌ను ప్రభుత్వం ఈరోజు సైగాన్‌లో జరిపించింది. దీనికి సైనిక పాలకముఠా నాయకులు, ప్రధాని కోకీ అంతా వచ్చారు.

గత మాసం ప్రకటించిన కార్యక్రమం ప్రకారం సెప్టెంబరు 11 వ తేదీన శెనేట్‌లో సాధారణ ఎన్నికలు జరిపించగలమనీ, ఈలోగా జాతీయ సమైక్యతను కాపాడ్డం అవసరమనీ వారు సభలో ప్రసంగాలు చేశారు.

విద్యార్థుల ప్రదర్శన

ప్రభుత్వ భవనంలో ఈసభ జరుగుతూండగానే. వెలువల సైగాన్ రాజవీధుల్లో వేలాదిమంది విద్యార్థులు సైనిక ప్రభుత్వం రాజీనామా యివ్వాలి అని డిమాండు చేస్తూ పెద్ద నిరసన ప్రదర్శన జరిపారు.

మధ్య వియత్నాంలో

మధ్యవియత్నాం ప్రాంతంలో తమవారు 240 మంది వియత్‌కాంగ్ గెరిల్లాలను చంపివేశారని సైగాన్‌లోని అమెరికన్ సైనిక వర్గం ప్రకటించింది. తమ వైపున నష్టాలు అతి స్వల్పంగానే వున్నవని వారు చెప్పుకుంటున్నారు.

పసిఫిక్ సముద్రంలో వామ్‌దు స్థావరం నుండి వచ్చిన అమెరికావారి బి-52 విమానాల దళం సైగాన్‌కు తూర్పున దిశగా సైగాన్‌కు 340 మైళ్ళ దూరంలో గెరిల్లా స్థావరమని చెప్పి ఒక ప్రదేశంమీద దాడిచేసింది.

అమెరికన్‌చే సైగాన్ సైనికుని వధ

సైగాన్‌లోని బౌద్ధ విద్యాలయం సమీపంలో నిన్న ఒక అమెరికన్ సైనికుడు ఒక సైగాన్ సైనికుణ్ణి కాల్చి చంపాడు.

ఇది పొరబాటున జరిగిందని అమెరికన్ అధికారులు యీరోజు సంజాయిషీ చెప్పారు. అమెరికన్ రాయబారి కాబట్‌లాడ్జ్ మృతుని కుటుంబానికి క్షమాపణ చెప్పుకున్నారు.

వియత్నాంలో బౌద్ధుల సంక్షేమం పట్ల సింహళం ఆదుర్దా

కొలంబో, మే 25

వియత్నాంలో బౌద్ధుల సంక్షేమం గురించి పొరవ దీసుకొనేందుకు అవసరమైతే తాను ఢాకాండ్‌తో సంప్రతింపగలనని సింహళ ప్రధాని డడ్లీసేనానాయకే నేడిక్కడ సింహళ బౌద్ధుల ఒక ప్రతినిధి వర్గానికి హామీ యిచ్చారు.

ద. వియత్నాంలో ఎన్నికలు

తమకెలాంటిభయంలేదని డీన్ రస్క్

న్యూయార్క్, మే 25

దక్షిణ వియత్నాంలో స్వతంత్రంగా జరిగే ఎన్నికల పరితంగా యేర్పడే ప్రభుత్వం మమ్ముల్ను తమ దేశం నుండి వైదొలగి పొమ్మని కోరకపోవచ్చును అని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నేడిక్కడ ఆశాభావం వ్యక్తంచేశారు.

స్వేచ్ఛగా జరిగే ఎన్నికల ఫలితం ఎలాంటిదైనా దానికి మేము కట్టుబడిపుంటాం అని ఆయన అన్నారు.

వియత్నాం ఉనికికే ప్రమాదం

ఉథాంట్ ప్రసంగం

బరాస, మే 24

వియత్నాం వివాదం కమ్యూనిజానికీ, ప్రజాస్వామికానికీ మధ్యగానీ, రెండు విభిన్న దృక్పథాల మధ్యగాని పరిమిత సంఘర్షణగా మిగల్లేదని యావత్తు వియత్నాం ఉనికికే ప్రమాదం యేర్పడింది అని బరాస ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ ఒక సభలో చెప్పారు.

కామరాజ్, అతుల్యఘోష్‌లు కాకినాడ ప్రయాణం

మద్రాసు, మే 25

కాకినాడలో జరిగే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ మహాసభలో పాల్గొనే నిమిత్తం కాంగ్రెస్‌అధ్యక్షుడు కామరాజ్, శ్రీ అతుల్య ఘోష్‌లు రేపు రాత్రి కాకినాడ వస్తారు.

బొంబాయి నుండి ఉభయులూ నేడు యిక్కడకు చేరుకున్నారు.

రాజకీయ పార్టీల రద్దు

నైజీరియా సైనిక ప్రభుత్వ ఉత్తర్వు

లాగోస్ మే 24

దేశంలోని రాజకీయపార్టీ లన్నింటిని రద్దు చేస్తూ, నైజీరియా సైనిక ఫెడరల్ ప్రభుత్వం అధిపతి ఇరోన్సీ యీరోజు రాత్రి రేడియోలో ఒక ప్రకటన చేశారు.

వారం రోజులుగా ఇక్కడ జరిగిన అత్యున్నత సైనికాధికార సంస్థ సమావేశంలో, జాతీయ సమైక్యతసాధించేందుకే యీ నిర్ణయం తీసుకోబడినట్లు అతడు ప్రకటించాడు.

రాజకీయ పార్టీలతోబాటు, వివిధరాష్ట్రాల యూనియన్లను, ప్రాంతీయ సంస్థలనుకూడా నిషేధిస్తున్నట్లు ఇరోన్సీ ప్రకటించాడు.

ఈ సంవత్సరం జనవరి 16 వ తేదీన నైజీరియాలో సైనిక తిరుగుబాటు జరిగిన అనంతరం ఇరోన్సీ అధికారానికి వచ్చిన విషయం పాఠకు లెరిగినదే.

అజ్ఞాత నాగాల బెదరింపు

నాగభూమి ఉపఎన్నికలలో ఓట్లు వేయరాదని

కోహిమా, మే 24

నాగభూమి శాసన సభకు జరుగబోయే ఉపఎన్నికలలో వోట్లువేయరాదని, నాగభూమికి చెందిన నాలుగు నియోజక వర్గాల ప్రజలను అజ్ఞాతనాగులు బెదరించారు.

ఈ విషయాన్ని ఇక్కడ అధికారవర్గాల వారు నేడు వెల్లడిస్తూ, అజ్ఞాత నాగాలు ఈ విధంగా ఈ నియోజక వర్గాల ప్రజలను హెచ్చరిస్తూ బెదరింపులతో లేఖలు వ్రాశారని, తమ మాట వినకుండా ఓటింగులో పాల్గొనినట్లయితే బలప్రయోగం ద్వారా నిరోధిస్తామని తెలిపారని చెప్పారు.

నాగభూమిలో నాలుగు నియోజక వర్గాలలో జరుగనున్న ఉపఎన్నికలలో పాంకపార్టీ అభ్యర్థులకు, ఇండిపెండెంటు అభ్యర్థులకుమధ్య ముఖాముఖి పోటీ జరుగబోతున్నది.

ఆ నియోజకవర్గాలలోని ప్రజలను బెదరించటానికై ఇటీవల సాయుధులైన కొందరు అజ్ఞాత నాగాలు ఆ ప్రాంతాలతో తిరగటాన్ని కొందరు చూచినట్లు, ఈ అధికార వర్గాల వారు చెప్పారు.

ప్రభుత్వోద్యోగాలలో షెడ్యూలు కులాల జాతుల ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, మే 24

1956 నుంచీ ప్రభుత్వోద్యోగాలలో షెడ్యూలు కులాల, జాతులకు ప్రాతినిధ్యం పెరిగిందని షెడ్యూలు కులాల, జాతుల కమిషనర్ తనసాంవత్సరిక నివేదికలో తెలిపారు.

షెడ్యూలు కులాల ప్రాతినిధ్యం 1వ తరగతి ఉద్యోగాలలో 1956లో 44 మంది నుంచి 63 నాటికి 250 కు పెరిగింది. షెడ్యూలు జాతుల ప్రతినిధులు 6 నుంచి 29 కి పెరిగారని ఆ నివేదికలో తెలిపారు.

నాల్గవతరగతి ప్రభుత్వోద్యోగుల సంఖ్య మొత్తం 5,42,906. దీనిలో షెడ్యూలు కులాల వారు 1,17,787 మంది. షెడ్యూలు జాతులవారు 14,078 మంది ఉన్నారు.

భారత్‌కు కోటి ఫ్రాంకుల ఫ్రెంచి ఋణం

పారిస్, మే 25

ఆహార కొరత నెదుర్కొనడానికి వీలుగా, భారతదేశానికి ఫ్రెంచి ప్రభుత్వం 1 కోటి ఫ్రాంకులు (714 వేల స్టెర్లింగులు) ఋణాన్ని యిస్తున్నదని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యిక్కడ తెలిపారు.

ఈ ధనం, పాంపాడి, క్రిమి సంహారక కార్యక్రమాలకు ఉపయోగిస్తారనీ, అయన అన్నారు.

ఈ వస్తువులు యివివరలే భారతదేశానికి పంపెందబడినాయనీ, మిగిలినవి జూన్‌లో పంపబడతాయని అయన అన్నారు.

చెన్నపురి ఆంధ్రమహాసభ స్వర్ణోత్సవాలు

మద్రాసు మే 24

చెన్నపురి ఆంధ్రమహాసభ స్వర్ణోత్సవాలకు ఈ రోజు ఉదయం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఇక్కడ విచారం భోర్పవం జరిపారు.

ఈ ఉత్సవానికి ఆంధ్ర ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కూడా హాజరవుతున్నారు.

ఆంధ్ర, తమిళనాడులు వేరైనా, మద్రాసు బహు భాషా నగరంగా కొనసాగాలనేదే తమ అభిమతమని శ్రీ భక్తవత్సలం యీ సభలో చెప్పారు.

ఇంగ్లీషు మాత్రమే గాకుండా నగర పాఠశాలల్లో సాధ్యమైనన్ని యితర భాషల బోధనకు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

మద్రాసులో అంధ్రప్రజల రాజకీయ, వైజ్ఞానిక, సాంస్కృతిక జీవితానికి యీ సంస్థ యెంతో కృషిచేసింది అని అయన ప్రస్తుతించారు.

ఉత్సవసభలకు అధ్యక్షత వహించుచున్న ఆంధ్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోతెలుగుభాష మాట్లాడే ప్రజల ప్రయోజనాల రక్షణకు మద్రాసు ప్రభుత్వం అన్ని విధాలుగా రక్షణ కల్పిస్తుందని తమ విశ్వాసమని చెప్పినారు.

అఖిలభారత రాష్ట్రభాషా సమ్మేళన్

బొంబాయి, మే 24

హైదరాబాద్‌లో ఈనెల 28 నుండి 12 వ అఖిలభారత రాష్ట్రభాషా సమ్మేళన్ ప్రారంభం అవుతుంది.

మూడు రోజులపాటు జరిగే ఈ సభలకు దేశం నలుమూలలనుండి 15 వందల మందికి పైగా ప్రతినిధులు హాజరు కాగలరని తెలుస్తున్నది. బీహార్ శాసనసభ స్పీకర్ శ్రీ లక్ష్మీ నారాయణ్ సభాధ్యక్షుడు ఈ సభలను ప్రారంభిస్తారు. రక్షణశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ అధ్యక్షత వహిస్తారు.

ఈసభల సందర్భంలో ఏర్పడిన ఆహ్వాన సంఘానికి మహారాష్ట్ర వ్యవసాయ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ అధ్యక్షులు.

ఈ సందర్భంలో ఒక ప్రదర్శనను కూడా ఏర్పాటుచేశారు. దేశంలోహిందీ అభివృద్ధిని తెలియజేసే చార్టులు, హిందీ సాహిత్యం, వార్తా పత్రికలు, మొదలగు వాటిని ఇందులో ప్రదర్శిస్తారు.

కవి సమ్మేళన్, గోష్ఠులు కూడా ఏర్పాటు చేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ సేఠ్ గోవింద దాస్ 29 వ తేదీన స్నాతకోపన్యాసం యిస్తారు. వార్ధా రాష్ట్ర భాషా ప్రచార సమితి నిర్వహించిన హిందీ ఉన్నత పరీక్షలలో కృతకృత్యులైన విద్యార్థులకు డిప్లమాలు యిస్తారు.

హిందీ సాహిత్యానికి గణనీయమైన సేవ జేసిన తెలుగు రచయిత స్వర్గీయ రాంగేయ రాఘవగారికి మహాత్మ గాంధీ పురస్కార్ బహుమతి రు. 1500లు యిస్తారు

మధ్యప్రదేశ్‌లో రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షుల సమావేశం

భూపాల్, మే 24

పాచమఢీవద్ద జూన్ 10 న జరిగే రాష్ట్ర సంగీత, నాటక అకాడమీల అధ్యక్షుల త్రైమాసిక సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షత వహిస్తారని, మధ్యప్రదేశ్ కళాపరిషత్ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

రాష్ట్ర అకాడమీలకు, కేంద్ర అకాడమీల మధ్య ఒక క్రమము, సహకారము ఏర్పాటుచేయాలన్న తలంపుతో కేంద్ర సంగీత, నాటక అకాడమీ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసిందని ఈప్రకటనలో పేర్కొన్నారు

రెండు రోజులపాటు జరిగే అఖిల భారత యువజన కాంగ్రెసు మహాసభలకు శ్రీమతి ఇందిరాగాంధీ ఆ మరునాడుప్రారంభోత్సవం జరుపుతారు.

మద్రాసులో పుదుచ్చేరి విలీనం

శ్రీ కామరాజ్ ఆశాభావం

బొంబాయి, మే 21

మద్రాసురాష్ట్రంలో కొద్దికాలంలోగాని, అతర్వాతగాని పుదుచ్చేరి విలీనం కాగలదన్న ఆశాభావాన్ని కాంగ్రెసుఅధ్యక్షుడుశ్రీ కె. కామరాజ్ నేడిక్కడ వ్యక్తపరిచారు.

అయితే ఇది అక్కడి ప్రజల అభిప్రాయంపై ఆధారపడివుంటుందని,వారిఅభిప్రాయానికివ్యతిరేకంగాఇదిజరగదనిఅన్నారు.

మద్రాసులో పుదుచ్చేరిని బలవంతంగా విలీనంచేయబోమని అక్కడి ప్రజలకు తాను గతంలో యిచ్చిన హామీని అయన తిరిగి పునరుద్ఘాటించారు.

పుదుచ్చేరిని ప్రత్యేకంగాపుంచాలని ధావిస్తే అలానే వుంచవచ్చు లేదా అది మద్రాసులో విలీనంకావాలని కోరినట్లయితే మద్రాసులో విలీనంకావచ్చు అని ఆయన అన్నారు. పుదుచ్చేరి భవిష్యత్ ప్రతిపత్తి విషయమై ఎవరియొక్క బలవంతం వుండబోదని చెప్పారు. అయితే అది ప్రత్యేక రాష్ట్రంగా ఎల్లకాలం వుంటలేదన్న తన అభిప్రాయాన్ని శ్రీ కామరాజ్ వ్యక్తపరిచారు.

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. శేంమ్‌సు 70 వ సంవత్సరం పూర్తయిన సందర్భములో అయనను సన్మానించటానికి ఏర్పాటుచేసిన ఒక సభలో శ్రీ కామరాజ్ ప్రసంగించారు.

సామరస్యంతో సమస్యల పరిష్కారం

ఆహార కార్పొరేషన్‌వారికి శ్రీ అట్లూరి వెంకట్రామయ్య విజ్ఞప్తి

విజయవాడ, మే 24

భారత ఆహార కార్పొరేషన్‌వారు తనెలో 22 న చేసిన పత్రికా ప్రకటనలో లేవనెత్తిన పలు అంశాలపట్ల కృష్ణాజిల్లా రియ్యం, సూనా మిల్లుల ఆసోసియేషన్ కార్యదర్శి శ్రీ అట్లూరి వెంకట్రామయ్య విస్మయాన్ని వెలిబుచ్చారు.

అయన నేడిక్కడ ఒక పత్రికా ప్రకటన చేస్తూ ఆహార కార్పొరేషన్‌వారు చేసిన ప్రకటనలోని వివరణలు వాస్తవ విరుద్ధంగా వున్నాయని అన్నారు.

అన్ని సమస్యలను వాద ప్రతివాదనలు లోకి దిగక సామరస్యపూర్వకంగా పరిష్కారం చేయాలని అయన ఆహార కార్పొరేషన్ అధికారులను కోరారు.

1965 మే నెలనుండి రైస్ మిల్లర్లు అమ్మకాలనుగ

రేడియో

శుక్రవారం — మే 27

శక 1888 ★ జ్యేష్ఠ 6

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవివరాలు; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తి సుధాతావళి; 6-50 వాద్యసంగీతం; 7-00 తె. వా; 7-15 గాంధీమార్గము; 7-40 సుబద్ధసంగీతం; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 హై. వలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు-1-00 పనిచాలాణి: స్త్రీల కార్యక్రమము; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలితసంగీతం హై. రిలే; 6-00 ఆం. వా; 6-05 వాద్యబృందం; 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి హై. రిలే; 7-00 తె. వా; 7-15 దీక్ష: 7-25 ముఖ్యప్రకటనలు; 7-30 కూపకం: హై. రిలే; 7-45 ది. రామకృష్ణ శాస్త్రి; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 విద్యుచ్ఛక్తిపొదుపు; 9-30 జవహర్ లాల్ నెహ్రూ; హై. రిలే; 10-00 జవహర్ లాల్ నెహ్రూ ఢి. రిలే; 10-30 ఆం. వా; 10-35 జన గణ మన - ప్రసారసమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తికంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా; 7-15 గాంధీ మార్గము ఎ. రిలే; 7-40 విరామసంగీతం; 7-45 సంగీత శకలం; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 ఎస్, ఎ. మహదకర్: ఖయాల్; 9-00 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు-వి. రిలే; 1-00 పనిచాలాణి వి. రిలే; 1-30 ఆం. వా; 1-50 తె.వా; 2-00 వాతావరణం, లలితసంగీతం: 2-10 ఉర్దూ వా; 2-20 జవహర్ లాల్ నెహ్రూ రూపకం: (ఉర్దూ); 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-50 వద్యపఠనం; 6-00 ఆం. వా. 6-05 ప్రాం. వా. (ఉర్దూ); (హైద్రాబాద్, కడపలు మాత్రమే); 6-15 ప్రాం.వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 గ్రామస్థులరేడియోగోష్ఠి వి.రిలే; 7-00 తె.వా; 7-15 దీక్ష: వి. రిలే; 7-25 ముఖ్యప్రకటనలు; 7-30 జయభేరి: రూపకం; 7-45 సంగీత కచేరి వి. రిలే; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం.వా; 9-15ఉ.వా; 9-30నెహ్రూజయంతి; 10-00 జవహర్ లాల్ నెహ్రూ ఢి. రిలే; 10-30 ఆం. వా; 10-35 వాతావరణసూచన-జనగణమన. ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై.ఎ.వలె; 7-45నమాప్తి.

49-02 మీ (6120 కిలోసై)

8-00 హై. ఎ. వలె; 9-00 ప్రసార సమాప్తి

42.02 మీ. (7140 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 2-10 గానసుధ; 2-20 నెహ్రూపై పాటలు; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె.వా; 7-15 హై. ఎ. వలె; 9-30 హై. ఎ. వలె; 10-30 హై ఎ. వలె; 10-35 వాతావరణసూచన - జన - గణ - మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 7-00 తె.వా;(193.5 మీటర్లపైగూడా) 7-15 సంగీత మంజరి; 7-30 సంగీత రూపకము (తమిళం); 8-00 ఆం.వా; 8-15 ప్రసార సమాప్తి.

(211.3 మీ. 1420 కిలోపై)

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ శెయిదిగళ్; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆం. వా; 6-05 ప్రాంతీయశెయిదిగళ్; (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; 6-40 విరామ సంగీతం; 7-00 తె. వా; 7-15 గీతమాలిక; 8-00 నెహ్రూ జీవితచరిత్ర; 8-10 విరామ సంగీతం; 8-15 మధుర సంగీతం; 8-30 మెల్లిసై; 8-45 విరామసంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 విద్యుచ్ఛక్తి పొదుపు; 9-30 ఢి. రిలే; 10-00 జవహర్ లాల్ నెహ్రూ ఢి. రిలే; 10-30 ఆం. వా; 10-35 వాతావరణ సూచన-జనగణమన. ప్రసార సమాప్తి.

రాజమండ్రి పేపరు మిల్లులో ఆంధ్ర కార్మికులపట్ల యజమానుల సవతి తల్లి ప్రేమ

ప్రభుత్వం వెంటనే కమిటీని నియమించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

రాజమండ్రిలో ఆంధ్ర పేపరుమిల్లును ప్రభుత్వం ప్రయివేటు యాజమాన్యానికి ధారాదత్తం చేసిన తర్వాత, మిల్లులో పని చేస్తున్న ఆంధ్ర, ఆంధ్రేతర కార్మికులమధ్య యజమానులు ఎంతో వ్యత్యాసం ప్రదర్శిస్తూ, రక్షలో వ్యవహరిస్తున్నారనీ, ఆంధ్ర, ఆంధ్రేతర కార్మికుల జీతాలలోకూడా విపరీతమైన వ్యత్యాసాలు వున్నాయనీ, ప్రభుత్వం వెంటనే యీ విషయంలో తగు చర్య తీసుకోవాలనీ వ్యాసకర్త తెలియజేస్తున్నారు.

ప్రభుత్వరంగం నుండి ప్రయివేటురంగానికి దత్తం కాబడిన రాజమండ్రి ఆంధ్రా పేపర్ మిల్లు కార్మికుల అధ్వాన్న పరిస్థితి నానాటికీ మరింత అయోమయం అవుతోందే కాని, వీరి దుస్థితిని గమనించే నాథుడు కనబడటంలేదు. ప్రస్తుత ప్రైవేటు యాజమాన్యం క్రింద ఎన్నో సంవత్సరాలుగా రాజమండ్రి ఆంధ్రా పేపర్ మిల్లు కార్మికుల ప్రతుకు ప్రతుకులు "ఎక్కడున్నావే గోంగళీ" అంటే "వేసినచోటే వున్నాను" అన్న సామెతగానే వున్నాయి. లోగడ అనేకసార్లు పేపరు మిల్లు కార్మికుల దుర్భర పరిస్థితులు విశాలాంధ్ర ద్వారా ప్రజలకి, ప్రభుత్వానికి తెలియచేసియున్నాము.

వరదా బ్రహ్మానందం

మిల్లు మేనేజిమెంటుఇక్కడలోగడనుండీ పనిచేసేవారికి, కొత్తగా కాను నియమించిన వారికి ఇతరప్రాంతాలనుండి తీసుకువచ్చిన వారికి మధ్యజీతాల విషయంలోఎంతో వ్యత్యాసంచూపెడుతోంది. కనీసం ప్రభుత్వం జారీచేసిన ఆర్డర్ల మేరకైనా పాతమిల్లు కార్మికులకు అలవెన్సులను అమలు జరపడంలేదు. కార్మికులు ఎంతో సహనంతో, శాంతియుత మార్గాలలో మిల్లు యాజమాన్యం ప్రదర్శిస్తున్న కార్మికవర్గ వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ, మిల్లులో వాటాదారుగా వున్న ప్రభుత్వానికి, ఇక్కడ మేనేజిమెంటు అవలంబిస్తున్న వైఖరిని తెలియచేస్తూ వున్నారు.

వెంటనే సస్పెండు చేస్తున్నారు.

పాత కార్మికులమీద యాజమాన్యం అనేకరకాలుగా కక్ష వహించి అనేక ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇటీవల ఒకకార్మికుడు సెంపుచీటీని సెక్షన్ అధికారికి అందచేస్తే ఆ సెక్షన్ అధికారి మెత్తక (గొడ్డు) ఆ సెంపు చీటీని అదు రోజుల అనంతరం చింపేసి, చెత్త బుట్టలో పారేసి, "రాజమండ్రిలో రిక్షా లాక్కునే ప్రతుకు ఆంధ్రులు ఇంతకంటె ఎందుకూ పనికిరారు" అని పరదరబోతు తనంతో అన్నాడట. రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది నూటికి నూరుపాళ్ళు కత్తీలేని ఆంధ్ర మంత్రి వర్గమే రాజమండ్రి పేపరు మిల్లులో ఆంధ్రులకు, ఆంధ్ర కార్మికులకు ఎలాంటి అవ్యాయాన్నీ జరగనీయమని అనేక సార్లు హామీలు ఇచ్చిన అనంతరమే ఈ విధంగా మిల్లు అధికార్లు పదరబోతుతనంతో ఆంధ్ర కార్మికులను అవమాన పరుస్తు తెలుగువాడి సహనానికి అంతుచూస్తున్నారు.అన్నివిధాలా తెలుగుకార్మికుడిని రెచ్చగొడుతున్నారు.

వాచ్‌మెన్లకు డ్యూటీ కానిపైములో "డ్రిల్లు"కి పిల్చి ఓవర్‌టైము చేయిస్తూ ఏ కారణంచేతనైనా హాజరుకాని వారిని సస్పెండు చేస్తున్నారు. ఈ అదనంగా "డ్రిల్లు" చేస్తున్న వారికి అదనపు అలవెన్సులు గాని, హోంగార్డులకు ఇస్తున్న అలవెన్సులుగాని ఇవ్వడంలేదు. పైగా ఒక కంట్రాక్టరు ఒక వాచ్‌మన్ దెవదారు చెక్క ముక్కలు ఇస్తే, వాటిని లాటుకట్టడం, మోయడం, తిరిగి లాటు కట్టడం వగైరా అనవసరమైన కాంట్రాక్టులు యివ్వడం, పాత మిల్లుపేర అధికజీతాలు యిస్తూ పరిమితిలేకుండా గుమస్తాలు, టైంకీపర్లు, ఇంజనీర్లు, సూపర్‌వైజర్లను నియమించడం (ఒక్కొక్క శాసనసభ్యుడు రికమెండు చేసినపుడల్లా.) ఆంధ్ర అసెంబ్లీలో మిల్లు యాజమాన్యాన్ని ఆడూ శాసన సభ్యులు విమర్శించడంవల్ల ఒక్కొక్క సూపర్‌వైజరునో, సెక్యూరిటీ ఆఫీసరునో నియమం జరుగుతోంది. ఇట్టి అవసరాలు, ఆప్రధాన, అప్రస్తుత, అదనక తపక ఖర్చులలో మిల్లు అక్కొడుంటున్నప్పటికీ, చివరకి అపారంగా నష్టం చూపి, ప్రస్తుతం ప్రభుత్వానికున్న మూడో వంతు వాటా కూడా వారికే అమ్మేలాచేసి, తెలుగు వారిని ఆ ప్రాంతంలో సోదిలోకి లేకుండా చేసి, రాజమండ్రి ఉత్తర భాగంలో సోమాని మార్వాడి రాజ్యాన్ని నిర్మించడానికి మేనేజిమెంటు ఒక పద్మవ్యూహాన్ని పన్నులోనున్నట్టు. ఈపద్మవ్యూహావళకం విజయవంతం కావడానికి అట్టే సంవత్సరాలు అక్కరలేదని అనుభవజ్ఞులు అంటున్నారు.

ఇటీవల మిల్లు ప్రముఖులలో ఒకరైన హంగర్ అనే అతను "నేషనల్ వర్కర్స్‌ని సంబోధిస్తూ" ఈ మిల్లుకార్మికులు ప్రభుత్వ మంత్రుల దగ్గరికి పోయినా పరవాలేదు, "యాజమాన్యం అనుకున్నది చేద్దామని నిర్ణయించుకున్నది." తప్పక చేస్తుంది. అవసరమైతే పనినుండి తొలగింపగలం" అని కుండ బద్దలుగొట్టినట్లు అనగలిగాడంటే అతనికి ఎంత ధైర్యం వుండాలి. "నుండు పట్టిన చెవులకంటె వెనకపట్టిన కొమ్ములు వాడి" అన్నది దుఃఖు కాదటంలేదా? పైగా మూడవ పంతు వాటా గలిగిన ఆంధ్ర ప్రభుత్వ యంత్రాంగంలో, ఆంధ్ర మంత్రులలో అధికార వర్గానికి చెందిన శాసన సభ్యులలో ఎంత చేతగాని తనం, లొసుగు, మెతకతనం, నిర్లక్ష్యం, తెరవెనుక భాగోతాలు లేనిదే "హంగర్" ఆ విధంగా చెదిరిందగలరు?

లోగడ పేపరుమిల్లు ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నప్పుడు అనేక అవరతవకలను విశాలాంధ్ర ద్వారా బహిరంగ పరిచాం. ప్రతి విషయానికి ప్రభుత్వం "కిమన్నాస్తి"గా మూగనోము పట్టిందేకాని, విచారణ జరిపిన పాపానపోలేదు.

ప్రస్తుతం అసెంబ్లీలో శాసన సభ్యులు, ఆంధ్ర పేపరు మిల్లు వర్కర్సుయూనియన్ తరఫున ప్రభుత్వానికి మిల్లు పరిస్థితిని వివరించడం జరిగింది. మంత్రులు "అన్యాయం" జరగనీయమని హామీల నిచ్చినా, మిల్లు యాజమాన్యం కార్మికులపట్ల అవలంబించే "మిరపకాయల ముంతపాగా" విధానానికి ఉక్కిరి బిక్కిరై ఉంగుడెత్తి పోతున్నారు. "ప్రభుత్వం వెంటనే ఒక కమిటీని వేసి రాజమండ్రి ఆంధ్ర పేపర్‌మిల్లు యాజమాన్యం అవలంబిస్తున్న ఆంధ్ర, ఆంధ్రేతర విధానాన్ని, జీతాల చెల్లింపు విధానాన్ని, మేనేజిమెంటు నిరంకుశ విధానాన్ని విచారించి, సకాలంలో చర్యతీసుకుంటేనే మిల్లు కార్మికులకు ఆత్మవిశ్వాసం కుదిరి ప్రభుత్వ హామీలకు విలువవుంటుంది" అని కార్మికులు, ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలవారు (కాంగ్రెసు వారిలోని కొందరికోసహా) భావిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే మిల్లు పరిస్థితుల విచారణకు ఒక కమిటీని వేయాలి.

రాజమండ్రి ప్రజానీకం ఎట్టి విచేధాలూ లేకుండా మిల్లు మేనేజిమెంటు అనౌచిత వైఖరిని సమైక్య ఆందోళనద్వారా యెదిరించి, తెలుగు పనివారికి రక్షణ కల్పించాలి. ఈ విషయంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే దాయిత్వ వహించాలిసి వుంటుంది.

పాత కార్మికులు పేరు	హోదా	నెల జీతం	కొత్తకార్మికులు పేరు	హోదా	నెల జీతం
1. డి. పీరన్న	జనరల్‌ఫిట్టర్	రు 92	ముస్తాకిన్	జనరల్‌ఫిట్టర్	రు 325
2. జె.వి.శ్రీనివాసరావు	,,	90	ఎస్.ఎస్.పేవా	,,	300
3. ఎస్.అప్పారావు	,,	88	ఎస్.కె.వజీరుద్దీన్	,,	300
4. జె. వీరన్న	గ్యాంగ్ మేస్త్రీ	92	మహేంద్రసింగ్-గ్యాంగ్‌మేస్త్రీ		325
5. ఎం.కృష్ణమూర్తి	వాచ్‌మన్	60	నారాయణసింగ్-వాచ్‌మన్		90

మేనేజిమెంటులో అన్ని విధాలా సహకరించి కార్మిక వర్గం పని చేస్తోంది. చివరికి విసుగెత్తి సామిల్లులోని కార్మికులు, సూపర్‌వైజర్లిస్టాఫ్‌లో సహా ఇటీవల నిరాహార దీక్షతో డ్యూటీలు నిర్వర్తించారు.

ఈ క్రింది పట్టికలో పాత వారికి, కొత్త వారికి జీతాల విషయంలో మేనేజిమెంటు ఎంతతేడా చూపుతోందో అర్థమౌతుంది.

ఇలాగే టర్నర్లు, ఫిట్టర్లు, ఎలక్ట్రీషియన్లు, కళాసీలు వగైరాల జీతాలలో నాలుగెదురెట్లు తేడా లున్నాయి. ఇతర రాష్ట్రాలనుండి రప్పించి, రోజుకు 12 రూపాయలు జీతం యిచ్చే నిపుణుడైన కార్మికునిచేత చేయించే పనిని, యిక్కడ రోజుకు మూడురూపాయలు చెల్లిస్తున్న కార్మికునిచేత చేయిస్తూన్నారన్న మాట. అలా చెయ్యకపోతే మిల్లు సూపర్‌వైజర్లు లేబరు ఆఫీసరుకు రిపోర్టు ఇస్తే, దొంగిలించాడని ఆ వాచ్‌మనని పని నుండి తొంగిలించాడు. కాని ఒక మార్వాడి ఆల్‌కట్‌లోటలో స్టోర్సులోని ఒక మార్వాడి వాచ్‌మన్‌ని సంవత్సరాల తరబడి మిల్లు కర్రలను వంటచెరకుగా ఉపయోగిస్తున్నా, అతని మీదఇంతవరకూ ఎట్టి చర్యా తీసుకోలేదు.

అధిక జీతాలు పుచ్చుకొంటున్నవారికి మాత్రం ఇండ్లపనికి, స్టోర్సు సౌకర్యం అమలు జరుపుతున్నారు. పాత పేపరుమిల్లు కార్మికులకు ఆ అదృష్టం లేదు. అలాటి ప్రయత్నంకూడా వారు చేస్తున్నట్లు లేదు.

తిరిగే పాతమిల్లు వల్ల నష్టం వస్తోందని గత రెండు మాసాల నుండి ఉత్పత్తిని నిల్పివేశారు, నిజంగా పాతమిల్లుకి నష్టం వచ్చిందా? వస్తే ఎందుకు వచ్చినట్లు? పాత మిల్లులోని దొగ్గు, వెదురు, పటిక వీటిని అమ్మారు మం. చిం. దుర్గాప్రసాదరావులు,

రోదసిలో యెక్కువ కాలం వుంటే

శారీరక విధుల్లో మార్పు తప్పదని వెల్లడి

మాస్కో, మే 20

ఒగోల్యోక్, వెతిలోక్ అనే పక్కలు 22 రోజులపాటు రోదసీలో గడిపిన పరిణామాలను పరిశీలించగా ఎక్కువకాలం రోదసీలో వుండడంవల్ల జీవుకారీరక విధుల్లో మార్పులు వస్తాయనీ, భూమికి తిరిగివచ్చిన తర్వాతగూడా కొంతకాలంవరకు ఆ పరిస్థితి అదేవిధంగా వుండుచుండనీ తేలింది. కొంతకాలం తర్వాత మాత్రం శారీరక విధులు యథాప్రకారం మారుతాయి. రోదసీ వైద్య ప్రధాన అధ్యక్షుడు ప్రొఫెసర్ నికొలాయ్ గురోవ్స్కీ, రోదసీ యాత్రికుడు బోరిస్ యెగొరోవ్, అలెగ్జాండర్ కెనిలేవ్, వ్లాడిమిర్ కొమరోవ్‌స్కీ వ్రాసిన ఒకవ్యాసంలో ఈ విషయాలు తెలియ చేయబడ్డాయి.

కాస్మోస్ - 110కి జరిగిన పరిశోధనలు చాలా ఆసక్తిదాయకమైన విషయాలను వ్యక్తం చేశాయి, అందులోని పక్కలు 22 రోజులపాటు భారరాహిత్య స్థితిలో గడిపాయి. (టాస్.)

ఉక్కు-పరిశ్రమలో భారత సోవియట్ సహకారం

భారత ఇనుము, ఉక్కు పరిశ్రమల యూనియన్ మంత్రి టి. యన్. సింగ్‌తో ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, మే 24

భారత ఇనుము ఉక్కు పరిశ్రమలమంత్రి శ్రీ టి. యన్. సింగ్ ఉక్కు పరిశ్రమలో భారత-సోవియట్ సహకారం గురించి కొన్ని ప్రశ్నలకు దిగువ సమాధానాలు యిచ్చారు.

ప్రశ్న: భారతదేశపు ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమాభివృద్ధికి సోవియట్ దేశం యిచ్చే ఆర్థిక, సాంకేతిక సహకారపు పాత్రను గురించి మీ అంచనా ఏమిటి?

జవాబు: దేశ పురోగమనాన్ని సూచించే వాటిలో ఉక్కు ఒకటి. భారత దేశంలాంటి వర్ధమాన దేశాలకు అది ప్రత్యేకించి వర్తిస్తుంది. పరిశ్రమలు, వ్యవసాయం అభివృద్ధి చెందడానికి ఉక్కే ప్రధానం. మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తి కావస్తున్నప్పుడు ఉక్కు కర్మాగారాలను నెలకొల్పడంలో ఎక్కువ అనుభవంలేని భారతదేశం సోవియట్ ప్రభుత్వ సహాయాన్ని అర్థించింది. అందుకు వెంటనే అంగీకరించి సోవియట్ ప్రభుత్వం, భిలాయ్‌లో 10 లక్షల టన్నుల ఉత్పాదకశక్తిగల ఆధునిక ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడంలో ఆర్థిక సాంకేతిక సహాయాన్నిస్తూ నన్నది. దానిపై 1955 ఫిబ్రవరి 2 వ తేదీన ఉభయ ప్రభుత్వాల మధ్య ఒక ఒప్పందం కుదుర్చుకోబడింది. దాని ప్రకారం కర్మాగారానికి 64 కోట్ల 88 లక్షల రూపాయల విలువగల యంత్రపరికరాలను అప్పుగా యివ్వడమే గాక, పెద్దఎత్తున సాంకేతిక సహాయాన్ని కూడా సోవియట్ యూనియన్ ఇచ్చింది. ఆ విధంగా అత్యంత క్లిష్టమైన పారిశ్రామిక రంగంలో భారత, సోవియట్ దేశాలమధ్యసహకారం ప్రారంభమైంది. అది అత్యంత ముఖ్యమైన విషయమని నేను భావిస్తున్నాను. ఈ సహకారం కాంక్రమేణా మరింత విస్తృతమైంది, భారతీయ ఉక్కుపరిశ్రమలో నిర్మాణదశలోనేగాక, కర్మాగారాన్ని పని చేయించే దశలోకూడ,భారతీయ ఇంజనీర్లూ, సోవియట్ యింజనీర్లూ భుజంభుజం కలిపి పనిచేయడం నా తెలో ఆనందాన్ని కలిగించింది. సోవియట్ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, భారతీయ ఇంజనీర్లూ, సాంకేతిక నిపుణుల మధ్యనున్న స్నేహభావం నిజంగా ఆదర్శప్రాయమైనది.

అనుకున్న ప్రకారం ఉత్పత్తి

భిలాయ్ కర్మాగారంలో ఉత్పత్తి అనుకున్న ప్రకారం రెండవ పంచవర్ష ప్రణాళికాంతానికి ప్రారంభమైంది. భారతదేశంలో నిర్మింపబడిన అన్ని ఉక్కు కర్మాగారాలలోకి భిలాయ్ కర్మాగారానికే బాలారిష్టాలు చాలా తక్కువఅని చెప్పాలి. దాని ఉత్పాదకశక్తిని 25 లక్షల టన్నులకు పెంచడానికి తగినట్లుగా అది నిర్మింపబడింది. ఈ విస్తృత కార్యక్రమానికి కావలసిన అర్థిక, సాంకేతిక సహాయంకూడా సోవియట్ దేశంనుంచేమాకు లభించింది. మూడవ పంచవర్ష ప్రణాళికాంతానికి ఈ విస్తృత నిర్మాణంలో ముఖ్యమైన యూనిట్లన్నీ నెలకొల్పబడి పని ప్రారంభించాయి. ఒక్కొక్కదీ ప్యాక్టరీమాత్రం ఇంకా పని ప్రారంభింపలేదు. అదికూడ త్వరలోనే పని ప్రారంభిస్తుంది. కాలం గడుస్తున్న కొద్దీ ఉక్కు పరిశ్రమల రంగంలో భారత-సోవియట్ సహకారం మరింత విస్తృత మవుతోంది. భిలాయ్ కర్మాగారపు ఉత్పాదకశక్తిని 35 లక్షల టన్నులకు పెంచే విషయమేగాక, బొకారోలో మరొక ఉక్కు కర్మాగారాన్ని నిర్మించే విషయం కూడా చర్చింపబడుతోంది. ఈ బొకారో కర్మాగారం జపానూ, ఆసియాలోని ఉక్కు కర్మాగారాలలో తెల్లా పెద్దది కావచ్చు. అవిధంగా భారత దేశంలో ఉక్కు పరిశ్రమాభివృద్ధికి సంబంధించినంతవరకు గర్వించదగిన స్థానాన్ని ఆ క్రమించిన ఒకే ఒక పెద్దదేశం సోవియట్ యూనియనే అని నా అభిప్రాయం.

ప్రశ్న: భారత ప్రభుత్వ రంగంలో నాణ్యత ఉక్కు కర్మాగారమైన బొకారో కర్మాగార నిర్మాణ విషయమై సోవియట్ సహకారానికి సంబంధించిన లాంఛనాన్నీ ఇటీవలనే పూర్తి అయ్యాయి. వభకపు వివరాలపై అంగీకారం కుదిరింది. మీ అభిప్రాయంలో, భారత పారిశ్రామికాభివృద్ధిలో ఈ కర్మాగారపు పాత్ర ఏమిటి? భారత దేశపు ఉక్కు అవసరాలు ఎంతవరకు తీరుతాయి?

1970 నాటికి బొకారో ఉక్కుకర్మాగారంలో ఉత్పత్తి

జవాబు: బొకారో ఉక్కు కర్మాగారం దేశానికి అత్యవసరమైన నాలుగు వరకల ఉక్కు కడ్డీలను, రేకులను ఎక్కువగా తయారుచేస్తుంది.1970 నాటికి బొకారోకర్మాగార ఉత్పత్తి నారంభించాలని, సోవియట్, భారతీయ ఇంజనీర్లు నిర్ణయించుకున్నారు. దాని నిర్మాణంవల్ల, నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ఉద్దేశించిన ఉక్కు పరిశ్రమాభివృద్ధికి పెద్ద సహాయం లభించినట్లవుతుంది. పైన చెప్పిన నాలుగు వరకల ఇనుపకడ్డీలకు రేకులకు ఎక్కువ కొరత వుందన్నవిషయం అందరికీ తెలిసినదే. ఈ లోటును తీర్చడంలో బొకారో కర్మాగారం ప్రముఖ పాత్రను నిర్వహిస్తుంది, అనేగాక, 17 లక్షల టన్నుల మేలురకపు కడ్డీల ఉక్కును, 88 వేల టన్నుల దుక్కాయినమును కూడా ఆ కర్మాగారం ఉత్పత్తి చేస్తుంది.

ప్రశ్న: దేశీయ పనులను ఉపయోగించుకునే విషయం గురించీ. బొకారో కర్మాగార నిర్మాణంలో భారతీయ ఇంజనీర్ల పాల్గొనే విషయం గురించీ మీరేమి చెబుతారు?

భారతీయసంస్థలకుప్రాధాన్యం

జవాబు: భారత - సోవియటు ప్రభుత్వాల మధ్య జరిగిన ఒడంబడిక ప్రకారం, భారత దేశంలో లభ్యం కానటువంటి పరికరాలను మాత్రమే సోవియటు ప్రభుత్వం సప్లయి చేస్తుంది, నిర్మాణానికి కావలసిన ఉక్కులో దాదాపు 85 శాతం, యంత్ర సామాగ్రిలో దాదాపు 63 శాతం, కొయిలల లోపల ఉష్ణ నిరోధక నిర్మాణాలకు కావలసిన రిఫ్రాక్టరీలలో దాదాపు 93 శాతం భారతదేశంలోనే లభిస్తాయని భావించబడుతోంది. భిలాయ్ కర్మాగారంలో పోల్చిచూస్తే, ఇది యెంతో మెరుగైన పరిస్థితి అనే చెప్పాలి. కర్మాగారాన్ని డిజైనుచేయడంలోను, నిర్మించడంలోనూభారతీయసంస్థలు ఎంతఎక్కువగాపాల్గొన గల్గితే, అంత ఎక్కువగానూ పాల్గొనడానికి ఆ ఒడంబడికలో అవకాశం కల్పించబడింది. ఆ పనులలో బాధ్యతంతా భారతీయులే అప్పగించబడుతుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇప్పుడు చర్చింపబడుతున్నాయి.

ప్రశ్న: ఉక్కు పరిశ్రమలో భారత - సోవియట్ సహకారం ఇంకా విస్తృత మవడానికున్న అవకాశాలేమిటి?

జవాబు: భిలాయ్ చరిత్ర, బొకారో కర్మాగార నిర్మాణానికి జరుగుతున్న ప్రయత్నాలూ, ఉక్కు పరిశ్రమ రంగంలో భారత-సోవియట్ సంబంధాలింకా అభివృద్ధి చెందుతాయనడానికి సూచనలు. సోవియట్ సహాయంతో రాంచీలో నిర్మింపబడిన భారీ యంత్ర పరికరాల కర్మాగారం, దాదాపు భారత ఉక్కు పరిశ్రమకు కావలసిన యంత్ర పరికరాలన్నిటినీ తయారుచేసి ఇవ్వగలదు. కొద్ది కాలంలోనే భారతదేశం, ఆసియాలో తెల్లా పెద్ద ఉక్కు ఉత్పత్తిదారు అవుతుంది. అయితే పంచవర్ష ప్రణాళికాకాంతానికి చేయు అభివృద్ధికి రాగల్గుతాడు. ఈ ఆశయాన్ని సాధించగలమని నాకు పూర్తి విశ్వాసంవుంది. ఎందుచేతనంటే, రాంచీ కర్మాగారంలాంటి భారీ యంత్రపరికరాల ఫ్యాక్టరీ హామీది. అలాంటి ఇంజనీరింగ్ ఫ్యాక్టరీలు ప్రపంచంలో చాలా కొద్దిగానేవున్నాయి. సోవియట్ యూనియను, చెకోస్లొవేకియా దేశాల సహాయం మూలంగానే అటువంటి ప్రశంసనీయమైన కర్మాగారాన్ని మేము నిర్మించుకోగల్గాము. ఇది యంత్ర నిర్మాణంలోనూ, ఉక్కు పరికరాల నిర్మాణంలోనూ స్వయం శక్తిమీద ఆధారపడేటట్లు చేస్తుంది. ఉక్కు పరిశ్రమ సాంకేతిక శాస్త్రం ఎంతో క్లిష్టమైనది గనుక, ఈ సందర్భంలో భారత, సోవియట్ ఇంజనీర్లమధ్య, సాంకేతిక నిపుణులమధ్య సహకారం నిరంతరం కొనసాగుతుంది, మన రెండు దేశాలమధ్య యీ సహకారం శాశ్వతంగా కొనసాగడానికి, మన ఉక్కు కర్మాగారాలూ, రాంచీలోని ఇంజనీరింగు కర్మాగారమూ పునాదులను వేశాయి.

తేనెటీగలు

యిన్సూరెన్స్ డివిజనల్ ఆఫీసును విజయవాడకు మార్చాలి

మహాశయా,

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ భారత ప్రజా జీవనంలో ప్రముఖపాత్ర వహిస్తోంది. అందులకు ప్రజావసరాలు, పరిపాలన సౌకర్యం నిమిత్తం లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ ఆఫీసును ఇన్సూరెన్సు అధికారులు బందరు నుండి ఆంధ్రలో అందరికి అందుబాటులో వుండేటట్లు విజయవాడకు మార్చనున్నట్లు తెలుస్తోంది. ఇది నిజంగా హర్షింపతగ్గ విషయం, ఇది ఏనాటో జరగవలసింది. విజయవాడ ద్రాంచి దక్షిణ మండలంలో అత్యధికంగా వ్యాపారం చేస్తుంది.

ఒకప్పుడు దక్షిణ మండలంలో యిన్సూరెన్స్ వ్యాపారం అధికంగా చేసి అగ్రతాంబూలం కూడా పుచ్చుకొంది విజయవాడ. ఇతర వాణిజ్యమండల పరి యిన్సూరెన్స్ వ్యాపారానికి కూడ విజయవాడ పట్టుగొమ్మ. ఇన్సూరెన్స్ వ్యాపారం తాలీదుం చేయకముందు కూడా భారతదేశంలోని ప్రతి యిన్సూరెన్స్ కంపెనీ తమ బ్రాంచీలను విజయవాడలోనే నెలకొల్పి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్నాయి.

బందరులో డివిజనల్ ఆఫీసు వుండడం వలన సరైన రవాణా సౌకర్యాలు, కనీస వసతి సౌకర్యాలు లేనందువలన యిటు పాలసీదార్లకు, అటు ఏజంట్లకు యితోధికంగా పనుయోగపడలేక పోతోంది. పరిపాలన విషయ సులోకూడ కార్పొరేషన్ అధికార్లు అనేక వ్యయప్రయాసలకులోను కావలసి వస్తున్నది. దేశంలో యిన్సూరెన్సు వ్యాపారం యివివర కటి కంటే చాల అభివృద్ధి చెందింది. లైఫ్ యిన్సూరెన్సు కార్పొరేషన్ కూడ ప్రజావసరాల నిమిత్తం బృహత్ నిర్మాణ పథకాలు, మున్సిపాలిటీలు, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికల నిమిత్తం అనేక దీర్ఘకాలబుణాలు యివ్వటానికి పథకాలను ఏర్పాటుచేసుకుని వుంది. ఇవన్నీ సక్రమంగా అమలుజరగాలంటే పరిపాలన పటిష్టంగా జరగాలి. ప్రజలకు చాల దగ్గరగా రావాలి. అందుకని లైఫ్ యిన్సూరెన్స్ కార్పొరేషన్ చేసుకున్న ప్రణాళికలు, పథకాలు సక్రమంగా అమలుజరిగి, పాలసీదార్లకు ఇలోధికంగా సహాయపడే వ్యాపారం యింకా అభివృద్ధికావడానికి డివిజనల్ ఆఫీసును బందరు నుండి విజయవాడకు మార్చి, శాశ్వత డివిజనల్ ఆఫీసు భవనాలను వెంటనే విజయవాడలో నిర్మాణం చేయవలసినదిగా యిన్సూరెన్సు అధికారులను కోరుతున్నాను.

భవదీయుడు,

కూరపా

రేడియో

శుక్రవారం — మే 27

శక 1888 ★ జ్యేష్ఠ 6

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 సుప్రభాతం, శుభోదయం, ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్య సంగీతం; 7-00 తె. వా: 7-15 గాంధీమార్గము; 7-40 సుబద్ధసంగీతం; 8-00 అం. వా; 8-15 హిం. వా; 8-30 హై. వలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు-1-00 పనిలావాణి: స్త్రీల కార్యక్రమము; 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలితసంగీతం హై. రిలే; 6-00 అం. వా: 6-05 వాద్యబృందం; 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి హై. రిలే; 7-00 తె. వా: 7-15 దీక్ష: 7-25 ముఖ్యప్రకటనలు; 7-30 రూపకం: హై. రిలే; 7-45 వి. రామకృష్ణ శాస్త్రి: 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 విద్యుద్భక్తిపాదుపు; 9-30 జవహర్ లాల్ నెహ్రూ; హై. రిలే; 10-00 జవహర్ లాల్‌నెహ్రూ ధీ. రిలే; 10-30 అం. వా: 10-35 జనగణమన - ప్రసారసమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యసంగీతం; 7-00 తె. వా: 7-15 గాంధీ మార్గము; ఏ. రిలే; 7-40 విరామసంగీతం; 7-45 సంగీత శిక్షణ; 8-00 అం. వా: 8-15 హిం. వా: 8-30 ఎస్. ఎ. మహబ్‌కర్: ఖయాల్; 9-00 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు-వి. రిలే; 1-00 పనితావాణి వి. రిలే; 1-30 అం. వా: 1-50 తె.వా: 2-00 వాతావరణం. లలితసంగీతం: 2-10 ఉర్దూ వా: 2-20 జవహర్‌లాల్‌నెహ్రూ రూపకం: (ఉర్దూ); 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం: 5-50 పద్యపఠనం: 6-00 అం. వా. 6-05 ప్రాం. వా. (ఉర్దూ); (హైద్రాబాద్, కడపలు మాత్రమే); 6-15 ప్రాం.వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 గ్రామస్థులరేడియోగోష్ఠి వి.రిలే; 7-00 తె.వా: 7-15 దీక్ష: వి. రిలే; 7-25 ముఖ్యప్రకటనలు; 7-30 జయభేరి: రూపకం; 7-45 సంగీత కచేరి వి. రిలే; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం.వా; 9-15 ఉ.వా: 9-30 నెహ్రూజయంతి; 10-00 జవహర్‌లాల్‌నెహ్రూ ధీ. రిలే; 10-30 అం. వా: 10-35 వాతావరణసూచన-జనగణమన- ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై.ఎ.వలె; 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హై. ఎ. వలె; 9-00 ప్రసార సమాప్తి

42.02 మీ. (7140 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 2-10 గానమధు; 2-20 నెహ్రూపై పాటలు; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె.వా; 7-15 హై. ఎ. వలె; 9-30 హై. ఎ. వలె; 10-30 హై ఎ. వలె; 10-35 వాతావరణసూచన - జన - గణ - మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళగానం; 7-00 తె.వా;(193.5 మీటర్లపైగూడా) 7-15 సంగీత మంజరి; 7-30 సంగీత రూపకము (తమిళం); 8-00 అం.వా: 8-15 ప్రసార సమాప్తి.

(211.3 మీ. 1420 కిలోసై)

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ వెయిదిగళ్; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా: 6-05 ప్రాంతీయ వెయిదిగళ్; (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు: 6-40 విరామ సంగీతం; 7-00 తె. వా: 7-15 గీతమాలిక; 8-00 నెహ్రూ జీవితచరిత్ర; 8-10 విరామ తంగీతం; 8-15 మధుర సంగీతం; 8-30 మెల్లిసై; 8-45 విరామసంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 విద్యుద్భక్తి పాదుపు; 9-30 వి. రిలే; 10-00 జవహర్‌లాల్ నెహ్రూ ధీ. రిలే; 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన - జనగణమన - ప్రసార సమాప్తి.

రాజమండ్రి పేపరు మిల్లులో ఆంధ్ర కార్మికులపట్ల యజమానుల సవతి తల్లి ప్రేమ

ప్రభుత్వం వెంటనే కమిటీని నియమించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

రాజమండ్రిలో ఆంధ్ర పేపరుమిల్లును ప్రభుత్వం ప్రయివేటు యాజమాన్యానికి ధారాదత్తం చేసిన తర్వాత, మిల్లులో పని చేస్తున్న ఆంధ్ర, ఆంధ్రేతర కార్మికులమధ్య యజమానులు ఎంతో వ్యత్యాసం ప్రదర్శిస్తూ, రక్షణలో వ్యవహరిస్తున్నారనీ, ఆంధ్ర, ఆంధ్రేతర కార్మికుల జీతాలలోకూడా విపరీతమైన వ్యత్యాసాలు వున్నాయనీ, ప్రభుత్వం వెంటనే యీ విషయంలో తగు చర్య తీసుకోవాలనీ వ్యాసకర్త తెలియజేస్తున్నారు.

ప్రభుత్వరంగం సుండిప్రయిటురంగానికి దత్తం కాబడిన రాజమండ్రి ఆంధ్రా పేపర్‌మిల్లు కార్మికుల అధ్వాన్న పరిస్థితి నానాటికీ మరింత అయోమయం అవుతోందే కాని, వీరి దుస్థితిని గమనించే నాథుడు కనబడటంలేదు. ప్రస్తుత ప్రైవేటు యాజమాన్యం క్రింద ఎన్నో సంవత్సరాలుగా రాజమండ్రి ఆంధ్రా పేపర్ మిల్లు కార్మికులం బ్రతుకులు "ఎక్కెడున్నవే గొంగళీ" అంటే "వేసినచోటే వున్నాను" అన్న సామెతగానే వున్నాయి. లోగడ అనేకసార్లు పేపరు మిల్లు కార్మికుల దుర్భర పరిస్థితులు విశాలాంధ్ర ద్వారా ప్రజలకి, ప్రభుత్వానికి తెలియచేసియున్నాము.

పరదా బ్రహ్మానందం

మిల్లు మేనేజిమెంటు ఇక్కడలోగడనుండీ పనిచేసేవారికి, కొత్తగా తాను నియమించిన వారికి యితరప్రాంతాలనుండి తీసుకువచ్చిన వారికి మధ్యజీతాల విషయంలోఎంతో వ్యత్యాసంపెరుగుతోంది. కనీసం ప్రభుత్వం జారీచేసిన ఆర్డర్ల మేరకైనా పాతమిల్లు కార్మికులకు అలవెన్సులను అమలు జరపడంలేదు. కార్మికులు ఎంతో సహనంతో, శాంతియుత మార్గాలతో మిల్లు యాజమాన్యం ప్రదర్శిస్తున్న కార్మికవర్గ వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ, మిల్లులో వాటాదారుగా వున్న ప్రభుత్వానికి, ఇక్కడ మేనేజిమెంటు అవలంబిస్తున్న వైఖరిని తెలియచేస్తూ వున్నారు.

వెంటనే సస్పెండు చేస్తున్నారు.

పాత కార్మికులమీద యాజమాన్యం అనేకరకాలుగా కక్ష వహించి అనేక ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇటీవల ఒకకార్మికుడు సెంప్రపీటీసి సెక్షన్ అధికారికి అందచేస్తే ఆ సెక్షన్ అధికారి మెత్తత (గొడౌను) ఆ సెంప్రపీటీసి అదే రోజుల అనంతరం చింపివేసి, చెత్త బుట్టలో పారేసి, "రాజమండ్రిలో రిక్షా లాక్కునే బ్రతుకు ఆంధ్రులు ఇంతకంటె ఎందుకూ పనికిరాదు" అని పరదరుతో తనంలో అన్నాడట. రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది నూటికి నూరుపాళ్ళు కత్తీలేని ఆంధ్ర మంత్రి వర్గమే రాజమండ్రి పేపరు మిల్లులో ఆంధ్రులకు, ఆంధ్ర కార్మికులకు ఎలాంటి అన్యాయాన్నీ జరగనీయమని అనేకసార్లు హామీలు ఇచ్చిన అనంతరమే ఈ విధంగా మిల్లు అధికార్లు పదరుబోతుతనంతో ఆంధ్ర కార్మికులను అవమాన పరుస్తున్నారు. అన్నివిధాలా తెలుగుకార్మికుడిని రెచ్చగొడుతున్నారు.

వాచ్‌మెన్లకు డ్యూటీ కానిపైపులో "డ్రిల్లు"కి పిల్చి ఓవర్‌టైము చేయిస్తూ ఏ కారణంచేతనైనా హాజరు కాని వారిని

పాత కార్మికులు		నెల	కొత్తకార్మికులు		నెల
పేరు	హోదా	జీతం	పేరు	హోదా	జీతం
1. డి. వీరన్న	జనరల్‌ఫిట్టర్	రు 92	ముస్తాకిన్	జనరల్‌ఫిట్టర్	రు 325
2. జె.వి.శ్రీనివాసరావు	,,	90	ఎస్.ఎస్.పేవా	,,	300
3. ఎస్.అప్పారావు	,,	88	ఎస్.జె.ఫజయద్దీన్	,,	300
4. జె. వీరన్న	గ్యాంగ్ మేస్త్రీ	92	పరేంద్రసింగ్-గ్యాంగ్‌మేస్త్రీ		325
5. ఎం.కృష్ణమూర్తి	వాచ్‌మన్	60	నారాయణసింగ్-వాచ్‌మన్		90

మేనేజిమెంటులో అన్ని విధాలా సహకరించి కార్మిక వర్గం పని చేస్తోంది. చివరికి విసుగెత్తి సామిల్లులోని కార్మికులు, సూపర్‌వైజర్లస్టాఫ్‌లో సహా ఇటీవల నిరాహారదీక్షతో డ్యూటీలు నిర్వర్తించారు.

ఈ క్రింది పట్టికలో పాత వారికి, కొత్త వారికి జీతాల విషయంలో మేనేజిమెంటు ఎంతతేడా చూపుతోందో అర్థమౌతుంది.

ఇలాగే టర్నర్లు, ఫిట్టర్లు, ఎలక్ట్రీషియన్లు, కళాసీలు వగైరాల జీతాలలో నాలుగైదురెట్లు తేడా ఉన్నాయి. ఇతర రాష్ట్రాలనుండి రప్పించి, రోజుకు 12 రూపాయలు జీతం యిచ్చే నిపుణులైన కార్మికునిచేత చేయించే పనిని, యిక్కడ రోజుకు మూడురూపాయలు చెల్లిస్తూన్న కార్మికుడిచేత చేయిస్తూన్నారన్న మాట. అలా చెయ్యకపోతే మిల్లు సూపర్‌వైజర్లు లేబరు ఆఫీసరుకు రిపోర్టు ఇస్తే, దొంగిలించాడని అ వాచ్‌మనని పని నుండి తొంగిలించారు. కాని ఒక మార్వాడి ఆల్‌కట్ తోటలో స్టోర్సులోని ఒక మార్వాడి వాచ్‌మన్‌ని సంవత్సరాల తరబడి మిల్లు కర్రలను వంటచెరకుగా ఉపయోగిస్తున్నా, అతని మీదఇంతవరకూ ఎట్టి చర్యా తీసుకోలేదు.

అధిక జీతాలు పుచ్చుకొంటున్నవారికి మాత్రం ఇండ్లవసతి, స్టోర్సు సౌకర్యం అమలు జరుపుతున్నారు. పాత పేపరుమిల్లు కార్మికులకు ఆ అదృష్టం లేదు. అలాటి ప్రయత్నంకూడా వారు చేస్తున్నట్లు లేదు.

తిరిగే పాతమిల్లు వల్ల నష్టం వస్తోందని గత రెండు మాసాల నుండి ఉత్పత్తిని నిల్పివేశారు. నిజంగా పాతమిల్లుకి నష్టం వచ్చిందా? వస్తే ఎందుకు వచ్చినట్లు? పాత మిల్లులోని బాగ్గు, వెదురు, పటిక వీటిని తరుగుదల వగైరా అనవసరమైన కాంట్రాక్టులు యివ్వడం, పాత మిల్లుపేర అధికజీతాలు యిస్తూ పరిమితిలేకుండా గుమస్తాలు, టైంకీపర్లు, ఇంజనీర్లు, సూపర్‌వైజర్లను నియమించడం (ఒక్కొక్క కాగితపుముక్కను రికమెండు చేసినపుడల్లా,) ఆంధ్ర అసెంబ్లీలో మిల్లు యాజమాన్యాన్ని అడ్డు కాసన సభ్యులు విమర్శించటంతో ఒక్కొక్క సూపర్‌వైజరునో, సెక్యూరిటీ ఆఫీసరునో నియమం జరుగుతోంది. ఇట్టి అవసరవ్యయం, అప్రవాస, అప్రస్తుత, అనవసరక ఖర్చులతో మిల్లు అక్కొంపుంపును నింపి, చివరకి అపారంగా నష్టం చూపి, ప్రస్తుతం ప్రభుత్వానికున్న మూడో వంతు వాటా హక్కు వారికే అమ్మేలాచేసి, తెలుగు వారిని ఆ ప్రాంతంలో సోదిలోకి లేకుండా చేసి, రాజమండ్రి ఉత్తర భాగంలో సోమాని మార్వాడి రాజ్యాన్ని నిర్మించడానికి మేనేజిమెంటు ఒక పద్మవ్యూహాన్ని పన్నుతోందన్న మాట. ఈపద్మవ్యూహపథకం విజయవంతం కావడానికి అష్టే సంవత్సరాలు ఆక్కరలేదని అనుభవజ్ఞులు అంటున్నారు.

ఇటీవల మిల్లు ప్రముఖులలో ఒకరైన హంగల్ అనే అతను "నేషనల్ పర్మర్స్‌ని సంబోధిస్తూ" ఈ మిల్లుకార్మికులు ప్రభుత్వ మంత్రుల దగ్గరికి పోయినా పరవాలేదు, "యాజమాన్యం అనుకున్నది చేద్దామని నిర్ణయించుకున్నది." తప్పక చేస్తుంది. అవసరమైతే పనినుండి తొలగించగలం" అని కుండబద్దలుగొట్టినట్టు అనగలిగాడంటే అతనికి ఎంత ధైర్యం వుండాలి. "మందు వచ్చిన చెవులకంటె వెనకవచ్చిన కొమ్ములవాడి" అన్నది రుజువు కావటంలేదా? పైగా మూడవ వంతు వాటా గలిగిన ఆంధ్ర ప్రభుత్వ యంత్రాంగంలో, ఆంధ్ర మంత్రులలో అధికార వర్గానికి చెందిన కానన సభ్యులలో ఎంత చేరగాని తనం. లోనుగు, మెతకతనం, నిర్లక్ష్యం, తెరవెనుక భాగోతాలు లేనిదే "హంగల్" ఆ విధంగా చెదిరిందగలడు?

లోగడ పేపరుమిల్లు ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నపుడు అనేక అవకతవకలను విశాలాంధ్ర ద్వారా బహిరంగ పరిచాం. ప్రతి విషయానికి ప్రభుత్వం "కిమన్నాస్తి"గా మూగనోము పట్టిందేకాని, విచారణ జరిపిన పాపానపోలేదు.

ప్రస్తుతం అసెంబ్లీలో కానన సభ్యులు, ఆంధ్ర పేపరు మిల్లు వర్కర్సుయూనియన్ తరపున ప్రభుత్వానికి మిల్లు పరిస్థితిని వివరించడం జరిగింది. మంత్రులు "అన్యాయం" జరగనీయమని హామీల నిచ్చినా, మిల్లు యాజమాన్యం కార్మికులపట్ల అవలంబించే "మిరపకాయల మంతబోగ" విధానానికి ఉక్కిరి బిక్కిరై ఉంగుదెత్తి పోతున్నారు. "ప్రభుత్వం వెంటనే ఒక కమిటీని వేసి రాజమండ్రి ఆంధ్ర పేపర్‌మిల్సు యాజమాన్యం అవలంబిస్తున్న ఆంధ్ర, ఆంధ్రేతర విధానాన్ని, జీతాల చెల్లింపు విధానాన్ని, మేనేజిమెంటు నిరంకుశ విధానాన్ని విచారించి, సకాలంలో చర్యతీసుకుంటేనే మిల్లు కార్మికులకు అత్మవిశ్వాసం కుదిరి ప్రభుత్వ హామీలను విలువపుంటుంది" అని కార్మికులు, ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలవారు (కాంగ్రెసు వారితో సా కొందరితోసహా) భావిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే మిల్లు పరిస్థితుల విచారణకు ఒక కమిటీని వేయాలి.

రాజమండ్రి ప్రజానీకం ఎట్టి విచారాలూ లేకుండా మిల్లు మేనేజిమెంటు అనౌచిత వైఖరిని నమైక్య ఆందోళనద్వారా యెదిరించి, తెలుగు పనివారికి రక్షణ కల్పించాలి. ఈ విషయంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలిసి వుంటుంది.

రోదసిలో యెక్కువ కాలం వుంటే శారీరక విధుల్లో మార్పు తప్పదని వెల్లడి

మాస్కో, మే 20

ఒగోల్యోక్, వెలిరోక్ అనే పక్కలు 22 రోజులపాటు రోదసిలో గడిపిన పరిశీలనకు వరిశీలంగా ఎస్కుపవరాం రోదసిలో పుంతడంవల్ల జంతుశారీరక విధుల్లో మార్పులు వస్తాయనీ, భూమికి తిరిగివచ్చిన తర్వాతగూడా కొంతకాలంవరకు ఆ పరిస్థితి అదేవిధంగా వుంటుందనీ తేలింది. కొంత కాలం తర్వాత మాత్రం శారీరక విధులు యథాప్రకారం మారుతాయి. రోదసీ వైద్య ప్రదీపకుడు ప్రొఫెసర్ నికోలాయ్ గురోవ్స్కీ, రోదసీ యాత్రికుడు బోరిస్ యెగొరోవ్, అలెగ్జాండర్ కెనిలేవ్, వ్లాడిమిర్ వ్లాదిమిర్స్కీ వ్రాసిన ఒకవ్యాసంలో ఈ విషయాలు తెలియ చేయబడ్డాయి.

కాస్మోస్ - 110లో జరిగిన పరిశోధనలు చాలా ఆసక్తిదాయకమైన విషయాలను వ్యక్తం చేశాయి. అందులోని పక్కలు 22 రోజులపాటు ధారరాహిత్య స్థితిలో గడిపాయి. (టాస్.)

ఉక్కుపరిశ్రమలో భారత సోవియట్ సహకారం

భారత ఇనుము, ఉక్కు పరిశ్రమల యూనియన్ మంత్రి టి. యన్. సింగ్‌తో ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, మే 24

భారత ఇనుము ఉక్కు పరిశ్రమలమంత్రి శ్రీ టి. యన్. సింగ్ ఉక్కు పరిశ్రమలో భారత-సోవియట్ సహకారం గురించి కొన్ని ప్రశ్నలకు దిగువ సమాధానాలు యిచ్చారు.

ప్రశ్న: భారతదేశపు ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమాభివృద్ధికి సోవియట్ దేశం యిచ్చే ఆర్థిక, సాంకేతిక సహకారపు పాత్రను గురించి మీ అంచనా ఏమిటి?

జవాబు: దేశ పురోగమనాన్ని సూచించే వాటిలో ఉక్కు ఒకటి. భారత దేశంలాంటి వర్ధమాన దేశాలకు అది ప్రత్యేకించి వర్తిస్తుంది. పరిశ్రమలు, వ్యవసాయం అభివృద్ధి చెందడానికి ఉక్కే ప్రధానం. మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తి కావస్తున్నప్పుడు ఉక్కు కర్మాగారాలను నెలకొల్పడంలో ఎక్కువ అనుభవంలేని భారతదేశం సోవియట్ ప్రభుత్వ సహాయాన్ని అర్థించింది. అందుకు వెంటనే అంగీకరించి సోవియట్ ప్రభుత్వం, భిలాయ్‌లో 10 లక్షల టన్నుల ఉత్పాదకశక్తిగల ఆధునిక ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడంలో ఆర్థిక సాంకేతిక సహాయాన్నిస్తూ నన్నది. దానిపై 1955 ఫిబ్రవరి 2వ తేదీన ఉభయ ప్రభుత్వాల మధ్య ఒక ఒప్పందం కుదుర్చుకోబడింది. దాని ప్రకారం కర్మాగారానికి 64 కోట్ల 38 లక్షల రూపాయల విలువగల యంత్రపరికరాలను అప్పుగా యివ్వడమేగాక, పెద్దఎత్తున సాంకేతిక సహాయాన్ని కూడా సోవియట్ యూనియన్ ఇచ్చింది. ఆ విధంగా అత్యంత క్లిష్టమైన పారిశ్రామిక రంగంలో భారత, సోవియట్ దేశాలమధ్యసహకారం ప్రారంభమైంది. అది అత్యంత సుముఖమైన విషయమని నేను భావిస్తున్నాను. ఈ సహకారం కాలక్రమేణా మరింత విస్తృతమైంది. భారతీయ ఉక్కుపరిశ్రమలో నిర్మాణదశలోనేగాక, కర్మాగారాన్ని పని చేయించే దశలోకూడ, భారతీయ ఇంజనీర్లూ, సోవియట్ యింజనీర్లూ భుజంభుజం కలిపి పనిచేయడం నా కెంతో ఆనందాన్ని కలిగించింది. సోవియట్ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, భారతీయ ఇంజనీర్లూ, సాంకేతిక నిపుణుల మధ్యనున్న స్నేహభావం నిజంగా అదర్శప్రాయమైనది.

అనుకున్న ప్రకారం ఉత్పత్తి

భిలాయ్ కర్మాగారంలో ఉత్పత్తి అనుకున్న ప్రకారం రెండవ పంచవర్ష ప్రణాళికాంతానికి ప్రారంభమైంది. భారతదేశంలో నిర్మింపబడిన అన్ని ఉక్కు కర్మాగారాలలోకి భిలాయ్ కర్మాగారానికే బాలారిష్టాలు చాలా తక్కువని చెప్పాలి. దాని ఉత్పాదకశక్తిని 25 లక్షల టన్నులకు పెంచవానికి తగినట్లుగా అది నిర్మింపబడింది. ఈ విస్తృత కార్యక్రమానికి కావలసిన ఆర్థిక, సాంకేతిక సహాయంకూడా సోవియట్ దేశంనుంచేకూడ లభించింది. మూడవ పంచవర్ష ప్రణాళికాంతానికి ఈ విస్తృత నిర్మాణంలో ముఖ్యమైన యూనిట్లన్నీ నెలకొల్పబడి పని ప్రారంభించాయి. ఒక్క-ఇనుపకడ్డీల ఫ్యాక్టరీమాత్రం ఇంకా పని ప్రారంభించలేదు. అదికూడ త్వరలోనే పని ప్రారంభిస్తుంది. కొలాం గడుస్తున్న కొద్దీ ఉక్కు పరిశ్రమల రంగంలో భారత-సోవియట్ సహకారం మరింత విస్తృత మవుతోంది. భిలాయ్ కర్మాగారపు ఉత్పాదకశక్తిని 35 లక్షల టన్నులకు పెంచే విషయమేగాక, బొకారోలో మరొక ఉక్కు కర్మాగారాన్ని నిర్మించే విషయం కూడ చర్చింపబడుతోంది. ఈ బొకారో కర్మాగారం బహుశా, ఆసియాలోని ఉక్కు కర్మాగారాలలో కెల్లా పెద్దది కావచ్చు. అవిధంగా భారత దేశంలో ఉక్కు పరిశ్రమాభివృద్ధికి సంబంధించినంతవరకు గర్వించదగిన స్థానాన్ని ఆ క్రమించిన ఒకే ఒక పెద్దదేశం సోవియట్ యూనియనే అని నా అభిప్రాయం.

ప్రశ్న: భారత ప్రభుత్వ రంగంలో నెల్లూరు ఉక్కు కర్మాగారమైన బొకారో కర్మాగార నిర్మాణ విషయమై సోవియట్ సహకారానికి సంబంధించిన లాంఛనాలన్నీ ఇటీవలనే పూర్తి అయ్యాయి. సహకరవ విషయాలపై అంగీకారం కుదిరింది. మీ అభిప్రాయంలో, భారత పారిశ్రామికాభివృద్ధిలో ఈ కర్మాగారపు పాత్ర ఏమిటి? భారత దేశపు ఉక్కు అవసరాలు ఎంతవరకు తీరుతాయి?

1970 నాటికి బొకారో ఉక్కుకర్మాగారంలో ఉత్పత్తి

జవాబు: బొకారో ఉక్కు కర్మాగారం దేశానికి అత్యవసరమైన నాలుగు పలకల ఉక్కు కడ్డీలను, రేకులను ఎక్కువగా తయారుచేస్తుంది. 1970 నాటికి బొకారోకర్మాగార ఉత్పత్తి నారంభించాలని, సోవియట్, భారతీయ ఇంజనీర్లు నిర్ణయించుకున్నారు. దాని నిర్మాణంవల్ల, నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ఉద్దేశించిన ఉక్కు పరిశ్రమాభివృద్ధికి పెద్ద సహాయం లభించినట్లవుతుంది. పైన చెప్పిన నాలుగు పలకల ఇనుపకడ్డీలకు రేకులకు ఎక్కువ కొరత వుందన్నవిషయం అందరికీ తెలిసినదే. ఈ లోటును తీర్చడంలో బొకారో కర్మాగారం ప్రముఖ పాత్రను నిర్వహిస్తుంది. అదేగాక, 17 లక్షల టన్నుల మేలురకపు కడ్డీల ఉక్కును, 88 వేల టన్నుల దుక్కుయినుమును కూడా ఆ కర్మాగారం ఉత్పత్తి చేస్తుంది.

ప్రశ్న: దేశీయ వనరులను ఉపయోగించుకునే విషయం గురించి. బొకారో కర్మాగార నిర్మాణంలో భారతీయ ఇంజనీర్లు పాల్గొనే విషయం గురించి మీరేమి చెబుతారు?

భారతీయసంస్థలకుప్రాధాన్యం

జవాబు: భారత - సోవియట్ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒడంబడిక ప్రకారం, భారత దేశంలో లభ్యం కానటువంటి పరికరాలను మాత్రమే సోవియట్ ప్రభుత్వం సప్లయి చేస్తుంది. నిర్మాణానికి కావలసిన ఉక్కులో దాదాపు 85 శాతం, యంత్ర సామాగ్రిలో దాదాపు 69 శాతం, కొలిమిల లోపల ఉష్ణ నిరోధక నిర్మాణాలకు కావలసిన రిఫ్రాక్టరీలలో దాదాపు 93 శాతం భారతదేశంలోనే లభిస్తాయని భావించబడుతోంది. భిలాయ్ కర్మాగారంలో పోల్చిచూస్తే, ఇది యెంతో మెరుగైన పరిస్థితి అనే చెప్పాలి. కర్మాగారాన్ని డిజైను చేయడంలోను, నిర్మించడంలోనూ భారతీయసంస్థలు ఎంత ఎక్కువగా పాల్గొనగల్గితే, అంత ఎక్కువగానూ పాల్గొనడానికి అ ఒడంబడికలో అవకాశం కల్పించబడింది. ఆ పనులలో బాధ్యతంతా భారతీయులే అప్పగించబడుతుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇప్పుడు చర్చింపబడుతున్నాయి.

ప్రశ్న: ఉక్కు పరిశ్రమలో భారత - సోవియట్ సహకారం ఇంకా విస్తృత మవవానికున్న అవకాశాలేమిటి?

జవాబు: భిలాయ్ చరిత్ర, బొకారో కర్మాగార నిర్మాణానికి జరుగుతున్న ప్రయత్నాలూ, ఉక్కు పరిశ్రమ రంగంలో భారత-సోవియట్ సంబంధాలింకా అభివృద్ధి చెందుతాయనడానికి సూచనలు. సోవియట్ సహాయంతో రాంచీలో నిర్మింపబడిన భారీ యంత్ర పరికరాల కర్మాగారం, దాదాపు భారత ఉక్కు పరిశ్రమకు కావలసిన యంత్ర పరికరాలన్నిటినీ తయారుచేసి ఇవ్వగలదు. కొద్ది కాలంలోనే భారతదేశం, ఆసియాలో కెల్లా పెద్ద ఉక్కు ఉత్పత్తిదారు అవుతుంది. అయితే పంచవర్ష ప్రణాళికాంతానికి చేయు ఆస్తికి రాగల్గుతాడు. ఈ ఆశయాన్ని సాధించగలమని నాకు పూర్తి విశ్వాసంవుంది. ఎందుచేతనంటే, రాంచీ కర్మాగారంలాంటి భారీ యంత్రపరికరాల ఫ్యాక్టరీ మాకుంది. అలాంటి ఇంజనీరింగ్ ఫ్యాక్టరీలు ప్రపంచంలో చాలా కొద్దిగానేవున్నాయి. సోవియట్ యూనియను, చెకోస్లొవేకియా దేశాల సహాయం మూలంగానే అటువంటి ప్రశంసనీయమైన కర్మాగారాన్ని చేయు నిర్మించుకోగల్గాము. ఇకి యంత్ర నిర్మాణంలోనూ, ఉక్కు పరికరాల నిర్మాణంలోనూ స్వయం శక్తిమీద ఆధారపడేటట్లు చేస్తుంది. ఉక్కు పరిశ్రమ సాంకేతిక శాస్త్రం ఎంతో క్లిష్టమైనది గనుక, ఈ సందర్భంలో భారత, సోవియట్ ఇంజనీర్లసమన్వయ, సాంకేతిక నిపుణులమధ్య సహకారం నిరంతరం కొనసాగుతుంది. మన రెండు దేశాలమధ్య యీ సహకారం శాశ్వతంగా కొనసాగడానికి, మన ఉక్కు కర్మాగారాలూ, రాంచీలోని ఇంజనీరింగు కర్మాగారమూ పునాదులను వేశాయి.

లేఖలు

యిన్సూరెన్స్ డివిజనల్ ఆఫీసును విజయవాడకు మార్చాలి

మహాశయా,

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ భారత ప్రజా జీవనంలో ప్రముఖపాత్ర వహిస్తోంది. అందుకని ప్రజాపనరాలు, పరిపాలనా సౌకర్యం నిమిత్తం లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ ఆఫీసును ఇన్సూరెన్సు అధికారులు బందరునుండి ఆంధ్రలో అందరికి అందుబాటులో వుండేటట్లు విజయవాడకు మార్చనున్నట్లు తెలుస్తోంది. ఇది నిజంగా హర్షింపతగ్గ విషయం. ఇది ఏనాడో జరగవలసింది. విజయవాడ బ్రాంచి దక్షిణ మండలంలో అత్యధికంగా వ్యాపారం చేస్తుంది.

ఒకప్పుడు దక్షిణ మండలంలో యిన్సూరెన్స్ వ్యాపారం అధికంగా చేసి అగ్రతాంబూలం కూడా పుచ్చుకొంది విజయవాడ. ఇతర నాణ్యజ్యముల వలె యిన్సూరెన్స్ వ్యాపారానికి కూడ విజయవాడ పట్టుగొమ్మ. ఇన్సూరెన్స్ వ్యాపారం జాతీయం చేయక ముందు కూడ భారతదేశంలోని ప్రతి యిన్సూరెన్స్ కంపెనీ తమ బ్రాంచీలను విజయవాడలోనే నెలకొల్పి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్నాయి.

బందరులో డివిజనల్ ఆఫీసు పుండటం పలన సరైన రవాణా సౌకర్యాలు, కనీస వసతి సౌకర్యాలు లేనందువలన యిటు పాలసీదార్లకు, అటు ఏజంట్లకు యితోధికంగా పుష్కలయోగపడలేక పోతోంది. పరిపాలనా విషయములోకూడ కార్పొరేషన్ అధికార్లు అనేక వ్యయప్రయాసలకులోనూ కావలసి వస్తున్నది. దేశంలో యిన్సూరెన్సు వ్యాపారం యిదివరకటి కంటే చాల అభివృద్ధి చెందింది. లైఫ్ యిన్సూరెన్సు కార్పొరేషన్ కూడ ప్రజా అవసరాల నిమిత్తం బృహత్ నిర్మాణ పథకాలు, మున్సిపాలిటీలు, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికల నిమిత్తం అనేక దీర్ఘకాలబుణాలు యివ్వటానికి పథకాలను ఏర్పాటుచేసుకుని వుంది. ఇవన్నీ సక్రమంగా అమలుజరగాలంటే పరిపాలన పటిష్టంగా జరగాలి. ప్రజలకు చాల దగ్గరగా రావాలి. అందుకని లైఫ్ యిన్సూరెన్స్ కార్పొరేషన్ చేసుకున్న ప్రణాళికలు, పథకాలు సక్రమంగా అమలుజరిగి, పాలసీదార్లకు ఇతోధికంగా సహాయపడి వ్యాపారం యింకా అభివృద్ధికావడానికి డివిజనల్ ఆఫీసును బందరు నుండి విజయవాడకు మార్చి, శాశ్వత డివిజనల్ ఆఫీసు భవనాలను వెంటనే విజయవాడలో నిర్మాణం చేయవలసినదిగా యిన్సూరెన్సు అధికారులను కోరుతున్నాను.

భవదీయుడు,
మూరపాటి కృష్ణమూర్తి.

ముమ్మిడివరం సమితిలో వసూలు చేసిన డబ్బు ఏమైనట్లు?

మహాశయా,

గడిచిన దాన్యా పంటలకు మా సమితిలో ప్రతీ గ్రామంలో రైతులకు ఎరువులు సక్రమంగా పంపమని సర్పంచ్‌లకు, వి.ఎల్.డబ్బులకు యిచ్చిరి. అయితే చాలామంది సర్పంచ్‌లు ప్రతీ ఎరువు బస్తాతోటి 2 రూపాయల నుంచి 5 రూపాయలదాకా పైఅధికారులు వసూలుచేయమనిచెప్పడం, అప్రకారం లోగడ వసూలుచేస

విజయవాడ మున్సిపాల్టీ వ్యవహారం

న్యాయశాఖ పరిశీలనలో ఉన్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, మే 24

విజయవాడ మునిసిపాలిటీ రద్దు సమస్య ప్రస్తుతం న్యాయశాఖ పరిశీలనలో వున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు.

బొంతాలు ఎ. బి. సి. సి. సభ్యులుండి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడికి వచ్చిన సందర్భంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు.

ఆందోళనా వైఖరి సమస్యలను గంపర గొళ పరుస్తుందట

పూనా పౌరసన్మానసభలో ప్రధాని ప్రసంగం

పూనా, మే 24

రాష్ట్రాలమధ్యనున్న సరిహద్దు వివాదాల పరిష్కారానికి ఆందోళనా దృక్పథం విషయాలను గందరగోళ పరుస్తుందని, కృతుత్వాలకు కారణ భూతమవుతుందని నేడిక్కడ మున్సిపల్ కార్పొరేషను యేర్పాటు చేసిన పౌర సన్మానసభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగిస్తూ హితబోధచేశారు.

సరిహద్దు వివాదాలను త్వరలో పరిష్కరించడానికి తాను కృషిచేయగలనన్నారు. సమస్యా పరిష్కారానికి శాంతియుత దృక్పథాన్ని అవలంబించాలని ప్రధాని కోరారు.

సరిహద్దు వివాదాల పరిష్కారానికి ఒక కమిషన్‌ను నియమించడానికి నిర్ణయించాం, దీనివల్ల కొంతకాలం వేచివుండాలని, కొంత సహనం పాటించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య ఒక సంవత్సర కాలంలో పరిష్కరించబడగలదని, తాను ఈ విషయాన్నే మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకులకూ ప్రతిపక్షాలవారికీ కూడా తెలియజేశానని ఆమె వెల్లడించారు.

ప్రతిపక్ష సభ్యులచే పౌర సన్మాన బహిష్కరణ

కార్పొరేషన్‌లోని సంయుక్త సోషలిస్టు, ప్రజాసోషలిస్టు, ఇండిపెండెంటు సభ్యులు పౌర సన్మానాన్ని బహిష్కరించారు. ఏ.ఐ.సి.సి. సభల సందర్భంలో సరిహద్దు ప్రాంతాలను మహారాష్ట్రలో విలీనం చేయాలని డిమాండు చేస్తూ జరిగిన ప్రదర్శనం యెదుట కాంగ్రెస్ నాయకులు అవలంబించిన వైఖరికి అసమ్మతిగా వీరుపౌరసన్మానాన్ని బహిష్కరించారు.

పౌరసన్మానం జరుగుతున్న సమయంలోనే కార్పొరేషన్ వెలుపల ప్రతిపక్ష పార్టీలు నిరసన ప్రదర్శన జరిపాయి.

వియత్నాం సమస్యలో భారత్ చొరవ అవసరం

విదేశాంగశాఖ వార్షిక నివేదిక ప్రకటించిన విధానాన్ని అమలుజరపాలని ప్రధానమంత్రికి ఆఫ్రికా - ఆసియా సంఘీభావ సమితి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 24

వియత్నాం సమస్యా పరిష్కారానికి భారతదేశం చొరవ తీసుకోవాలనీ, వియత్నాం గురించి విదేశీ మంత్రిత్వశాఖ సాంవత్సరిక నివేదికలో ప్రకటించిన విధానాన్ని ప్రభుత్వం కృతనిశ్చయంతో అమలు జరపాలని ఆఫ్రికా-ఆసియా సంఘీభావ సమితి భారతీయశాఖ భారత ప్రధానికి నేడు విజ్ఞప్తి చేసింది.

ఆఫ్రికా - ఆసియా సంఘీభావ సమితి, అఖిలభారత శాంతి సమితి ప్రతినిధివర్గం ఈ విజ్ఞప్తిని ఒక మెమొరాండం రూపంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి అందజేశారు.

భారతదేశం విదేశీ ఒత్తిడికిలోనై శాంతి, అలీన విధానాలనుండి వైదొలగుతున్నదని ఆఫ్రికా - ఆసియా దేశాల్లో కొనసాగుతున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని పటాపంచలు చేయాలని భారత ప్రభుత్వం సత్వరంగానూ, నిర్ద్వంద్వంగానూ వ్యవహరించాలని ఈ మెమొరాండం విజ్ఞప్తి చేస్తున్నది.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు కె. డి. మాలవీయ, దివాన్ చమన్‌లాల్, గియానీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్, అక్బర్ అలీఖాన్, డా॥ అనూప్‌సింగ్, అర్జున్‌అరోరా, శ్రీమతి అరుణా అసఫ్‌అలీ, శ్రీ రమేష్‌చంద్రవున్నారు.

భారతీయ వైఖరిని బలపర్చాలని విదేశాలలోని వివిధ సంస్థలకు తాము అనధికార స్థాయిలో విజ్ఞప్తిచేయగలపనికూడా ఈరాయబారవర్గం శ్రీమతి ఇందిరాగాంధీకి తెలిపారు.

వియత్నాం నుండి విదేశీ సైన్యాలను ఉపసంహరించాలనీ, ఉత్తరవియత్నాంపై అమెరికా బాంబుదాడులను ఆపివేయాలనీ భారత విదేశాంగశాఖ వార్షిక నివేదికలో స్పష్టంగా పేర్కొన్నది. విమ్మట ప్రభుత్వ నాయకులు అమెరికాను సంతృప్తి పరచడానికి నానా తంటాలూ పడిన విషయం పాఠకులకు విదితమే.

భారత్‌కు ఉమ్మడి అణ్వాస్త్ర హామీ

లభించగలదని విల్సన్ పకటన

లండన్, మే 24

భారతదేశానికీ, అణ్వస్త్రాలు లేని మిగతా రాజ్యాలకుగూడా ఉమ్మడి అణ్వాస్త్ర హామీ యివ్వడం సాధ్యపడ్వచ్చని బ్రిటిష్ ప్రధాని విల్సన్ నేడు తమ ఆశాభావాన్ని ప్రకటించారు.

బ్రిటిష్ కామన్స్ సభలో ఆయన యీ విషయం చెప్పారు.

ఇందుకు సంబంధించిన వివిధ అంశాలను జెనీవాలో 18 రాజ్యాల నిరాయుధీకరణ సంఘం పరిశీలిస్తూవుంది, అని ఆయన తెలియజేశారు.

బ్రిటన్ తన అణ్వస్త్ర బలంలో ఒక గణనీయమైన భాగాన్ని భారతదేశానికి ఉమ్మడి భద్రత చేకూర్చే పథకం వరంగా వినియోగించేదిందుకు అట్టిపెట్టుకోవాలి. అని ప్రతిపక్ష సభ్యు లొకరు సూచించారు.

ఒక్క భారతదేశానికే పరిమితం అవకుండా మొత్తం అణ్వస్త్ర రహిత రాజ్యాలకే యిలాంటి హామీ యిచ్చే యేర్పాటు జరగవచ్చని ఆశిస్తున్నాం. అని విల్సన్ సమాధానమిచ్చారు.

నాల్గవ ప్రణాళికలో గ్రామీణ పరిశ్రమల విస్తరణ

గ్రామీణ పరిశ్రమలస్థాయీ సంఘ సభ్యుని వివరణ

కాలికట్, మే 24

నాల్గవ ప్రణాళికలో గ్రామీణ పరిశ్రమల పథకాల విస్తరింపుకు అనుకూలమైన కార్యక్రమాన్ని ప్రణాళికా సంఘం తలపెట్టిందని నేడిక్కడ గ్రామీణ పరిశ్రమల స్థాయీ సంఘ సభ్యులు శ్రీ ఆర్. శ్రీనివాసన్ పత్రికా విలేకరులతో అన్నారు.

నాల్గవ ప్రణాళికా కాలంలో గ్రామీణ పరిశ్రమలకు రు 25 కోట్లు కాగ్రాలిక కేటాయింపు జరిగింది. చిన్న తరహా పరిశ్రమల రంగానికి కేటాయించే దానిపై గ్రామీణ పథకాల తుది కేటాయింపు అధారపడి వుంటుందని తెలిపారు.

విడిపోయే హక్కుతో శిక్షు మెజారిటీ రాష్ట్రం

తారాసింగ్ వింత కోర్కె

అంబాలా, మే 24

విడిపోయే హక్కుగూడా గల, శిక్కులు మెజారిటీగా వుండే రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలన్న తన వింత కోర్కెను మాస్టర్ తారాసింగ్ నేడు తిరిగి పునరుద్ఘాటించారు.

మృతపీఠమైన గురు అర్జున్‌దేవ్ సంస్మరణ దినోత్సవ సందర్భంగా ఇక్కడ గురుద్వారాలమంజి సాహిబ్‌వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాస్టర్ తారాసింగ్ ప్రసంగిస్తూ కేంద్ర హోంశాఖమంత్రి నందా వెదరింపులకు తాను తల ఒగ్గేది లేదని అన్నారు.

లూధియానా సంఘటనలో నలుగురి అరెస్టు

లూధియానా, మే 24

గత సాయంత్రం ఘాసమండీలో జరిగిన సంఘటన సందర్భంలో దౌర్జన్యం, దొమ్మీ, లూటీ, ఆస్తులకు నిప్పు పెట్టడం వంటి నేరారోపణం మీద ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

ఈ సందర్భంలోనే 13 సంవత్సరాలు, 11 సంవత్సరాలు వయస్సుగల మరో ఇద్దరు బాలురునికూడా అరెస్టు చేశారు. గుణగ్రంథ సాహిబ్‌పట్ల అపచారమనా ప్రచరించారన్న ఆరోపణపై వీరిని అరెస్టుచేయడం జరిగింది.

మృతవీరుడైన గురు అర్జున్‌దేవ్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిన్న సాయంత్రం జరిగిన ఊరేగింపుపై ఘాసమండీ వద్ద కొన్ని సిగరెట్లు పెట్టెలు విసరబడ్డాయని, అభి సహారికి కొన్ని గజాల దూరంలో పడ్డాయని జిల్లా అధికారులు తెలిపారు. అయితే అలాంటి, కొన్ని సిగరెట్ పెట్టెలు గురుగ్రంథ సాహిబ్‌పై పడ్డాయని అంటున్నారు. ఈ సంఘటన కారణంగా ఊరేగింపు అక్కడ రెండు గంటలపాటు ఆగిపోయింది.

ఈ సంఘటన జరిగిన వెంటనే కొందరు దుండగులు దగ్గరలోవున్న కొన్ని దుకాణాలను పాడుచేసి, వాటిని లూటీ చేసిన విషయం, మరొక దుకాణానికి నిప్పుపెట్టి తగులపెట్టిన విషయం పాఠకులకు విదితమే.

కొందరు ఒక యింటిలో ప్రవేశించి, ఆ యింటిలోని సామాన్లను, ఇతర వస్తువులను బయటికి విసరివేశారు.

బ్రిటిష్‌నావికుల సమ్మె

మరో నెలరోజులు సాగే సూచన

లండన్, మే 24

తమ పని నిలుపుదల మరో నెలరోజుల పరకు సాగవచ్చునని అందుపల్ల దేశఆర్థిక పరిస్థితిమీద తీవ్రమైన ప్రభావం పడక తీరదని బ్రిటిష్ వాణిజ్య నౌకా కార్మికుల సమ్మె నాయకులు యీరోజు చెప్పారు.

సమ్మెప్రారంభమైన నేటికి 9 రోజులైంది. 16 వేలమంది నావికులు సమ్మెలో పాల్గొంటున్నారు. 520 నౌకలు యిప్పటికి నిలిచిపోయినవి, అని సీమెన్స్ యూనియన్ నాయకుడు విలియం హాగార్త్ చెప్పారు. ఈ పోరాటం దీర్ఘంగా సాగవచ్చునికూడా అయనఅన్నారు.

విదేశాల నుండి నావికులు తెచ్చిన అనేక ఓడలు థేమ్స్‌నదీ ముఖంలో దారులుతీరి వున్నవి. రాయల్ నౌకాదళానికి చెందిన టగ్గులు వాటిని లండన్ రేవులకు చేర్చేటందుకు సహాయత్నమై వున్నవి.

ప్రభుత్వం నిన్ననే కొన్ని అత్యవసర అధికారాలను చేపట్టింది. అయినా సమ్మెను భగ్నం చేసేటందుకు రాయల్ నౌకా దళాన్ని రంగంలోకి దింపడానికి తటపటాయిస్తున్నది. ఈ చర్యవల్ల సమ్మె మరింత విస్తరింపవచ్చని జరుగుతున్నది. ఏది యేమైనా, ప్రభుత్వం యీ వారాంతంలోగా యేదో ఒక నిర్ణయానికి రాక తప్పని పరిస్థితి యేర్పడిందని పరిశీలకులు అంటున్నారు.

ప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ మహాసభ

విశాఖపట్నంలో చురుకుగా సన్నాహాలు

విశాఖపట్నం, మే 24

జూన్ 4, 5, 6 తేదీలలో యిక్కడ జరుగనున్న ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ 9వ మహాసభకు సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి.

శ్రీ టి. వాసుదేవరావు అధ్యక్షులుగా, శ్రీ కె. రామారావు కార్యదర్శిగా ఆహ్వాన సంఘం ఏర్పాటయింది.

మహాసభ ఏ. వి. యన్ కళాశాల జూబ్లీ హాలులో జరుగనున్నది.

మహాసభను అఖిలభారత బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకర్కర్ ప్రారంభిస్తారని భావించబడుతుంది. ఈ మహాసభకు ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజ బహదూర్‌గౌడ్ అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రలో ప్రధాని పర్యటన

జూన్ 23 వ తేదీన

హైదరాబాద్, మే 24

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ జూన్ 23 వ తేదీనుండి మూడు రోజులపాటు ఆంధ్రలోని కరువు ప్రాంతాల్లో పర్యటించేందుకు జూన్ 23వ తేదీన ఇక్కడికి వస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి నేడిక్కడ ప్రకటించారు.

కడప, కరంగల్ జిల్లాలోని కరువు ప్రాంతాల్లోను, అగ్నిప్రమాదాలు సంభవించిన విజయవాడనగరంలోనూ ఆమె పర్యటిస్తారని ముఖ్యమంత్రి తెలిపారు.

ఢిల్లీలో టెలిఫోను ఆపరేటర్ల నిరసన సమ్మె

న్యూఢిల్లీ, మే 24

ఢిల్లీలో ఒక టెలిఫోను ఆపరేటరును సస్పెండు చేసినందుకు నిరసనగా రాజధాని నగరంలోని 10 ఎక్స్ఛేంజీలలో ఎన్న టెలిఫోను ఆపరేటర్లందరూ ఒక అర్ధగంటపాటు నిరసన సమ్మె జరిపారు.

ఈ సమ్మె సమయంలో సమ్మె చేస్తున్నవారికి సానుభూతిగా టెలిఫోను ఎక్స్ఛేంజీలోని ఇతరశాఖ సిబ్బంది కార్యాలయంఎదుట ప్రదర్శనలు జరిపారు.

"ఇందిరాగాంధీ నాయకత్వానికి ప్రమాదం

అమెరికన్ పత్రికల కథనం

న్యూయార్క్, మే 24

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెసుపార్టీలో తీవ్ర విపర్యయం గురిఅవుతున్నదనీ, భారతదేశంలో అమెరికావ్యతిరేక ప్రచారం పుంజుకుంటున్నదనీ అమెరికన్ పత్రికలు ప్రచురిస్తున్న వార్తలను భారత విదేశాంగ స్టేట్ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు నిరాకరించారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కొంతమంది స్వార్థపరులు విమర్శించుకుంటున్నారనీ ఆయన అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు.

కాంగ్రెసుపార్టీలోగా, పార్లమెంటులోగా ప్రధానిని కొంత మంది విమర్శిస్తున్నారు. అయితే భారత దేశంలో మాత్రం, ఆమె తన తండ్రి విధానాలనే కొనసాగిస్తున్నారని మొత్తంమీద అభినందిస్తున్నారు.

ఇంకోరభ్యర్థన సమాధానం చెబుతూ ఆయన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, అమెరికా పత్రికల్లోగాంగోతున్నారని కొందరు సోవియట్ పత్రికల్లోగాంగోతున్నారనీ కొందరు నిందిస్తున్నారనీ, దీనివల్ల ప్రధాన మంత్రి మధ్యే మార్గంఅనుసరిస్తున్నారని తెలుస్తుంది అని ఆయన అన్నారు.

బ్రిటిష్ గయానా స్వాతంత్ర్యంతీర్థిత్తన పట్ల ప్రశ్నించగా ఆయన గయానా స్వాతంత్ర్యం సంపాదించుకున్నందుకు భారతదేశం సంతోషపడగలదనీ, గయానా ప్రజలే తమ వైమనస్యాలను పరిష్కరించుకొనగలరని ఆయన అన్నారు.

రష్యా ఖండాంతర రాకెట్ల శక్తి

అమెరికా వర్గాల అంచనా

వాషింగ్టన్, మే 25

సోవియట్ యూనియన్ యిటీవల అమెరికాపైఎక్కుపెట్టినఖండాంతరరాకెట్లసంఖ్యను పెంచింది. అయినా వాటిలో యిప్పటికీ మార్పు చేయి. అని అమెరికా సైనిక వర్గాలవారు చెప్పుకుంటున్నారు.

అమెరికాపై గురిపెట్టి సిద్ధంగా వుంచబడిన రష్యన్ ఖండాంతర రాకెట్ల సంఖ్య యిప్పుడు 300 లకు పెరిగి వుండవచ్చు. గత సంవత్సరం 270, అంతకు పైతం సంవత్సరం 190 మాత్రమే వుండేవి అని వారు అంటున్నారు. రష్యావద్ద 25 అణుజలాంతర్గాములున్నవి. వాటిలో ఖండాంతర రాకెట్లను వేల్చగలవి మాత్రమేనని వారు అంటున్నారు.

రక్షణాధికారులకు పారిశ్రామిక శిక్షణ

త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్నవారికి

న్యూఢిల్లీ, మే 25

నిర్ణయింపబడిన కొద్దిమంది రక్షణ సర్వీసు అధికారులు న్యూఢిల్లీలో పారిశ్రామిక మేనేజిమెంటు శిక్షణపొందుతున్నారు. వీరు త్వరలో పదవీ విరమణ చేయనున్నారు. వీరి వయస్సు 49.50 సంవత్సరాల మధ్యఉన్నది. రక్షణ సర్వీసులనుంచి పదవీవిరమణ చేసిన అనంతరం ఉద్యోగాలను పొందే దృష్ట్యా పారిశ్రామిక మేనేజిమెంటు శిక్షణ పొందుతున్నారు.

భారత ప్రభుత్వం లక్ష్యానికి విరుద్ధంగా ఎటూ మొగ్గడంలేదట

పూనా బహిరంగసభలో ప్రధాని ప్రసంగం

పూనా, మే 24

ప్రభుత్వం హేళనకు లక్ష్యమైనదే కట్టుబడి వుంది. ఆ లక్ష్యాన్నుండి మనం వైదొలగుతున్నామనీ, ఎలా 'మొగ్గుతుల' వస్తున్నదనీ చెప్పడం పూర్తిగా అబద్ధం, అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడజరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో చెప్పారు.

దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించేటందుకు, సోషలిజం వినా మరో మార్గంలేదు. ఏదో సరదాకోసం నేను సోషలిజం అనటంలేదు. అది తప్ప మనదేశసమస్యలకు మరో పరిష్కారం లేదనే నా గట్టి విశ్వాసం. అయితే, మనం సోషలిజాన్నే పట్టుకున్నవే లాభాలనిగానీ, విడివాద సిద్ధాంతపు పూవిలో దిగబడిపోవాలని మాత్రం అర్థంకాదు. మన విధానాలవల్ల ప్రజలకుమేలు జరుగకుండా లేదా అనేదే గీటురాయి. అవసరమైతే నా అభిప్రాయాల్ని మార్చుకోవడానికి నేను సంకోచించదేను. ఇప్పుడున్న పరిస్థితిలో అలాంటిదేమీ అవసరమని నేను భావించడంలేదు. అని ఆమె అన్నారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యర్థాన జరిగిన యీ బహిరంగ సభకు రెండు లక్షల ప్రజలు హాజరైనారు.

ప్రాధాన్యతల క్రమం

ప్రభుత్వం ముందు చాలాసమస్యలున్నవి. అందుకని వాటిని పరిష్కరించుకొనేటప్పుడు ఒక ప్రాధాన్యతాక్రమం యేర్పాటు చేసుకోవడం అవసరమౌతుంది. వ్యక్తిగతంగా మన కుటుంబాల్లో నైతం యిదే చేస్తూవుంటాం. సలుగురుపుగ్గురువిద్యార్థులున్నకుటుంబంలో, ఒక విద్యార్థిగురించి, కొన్నిసందర్భాల్లో ప్రత్యేక శ్రద్ధ అవసరమౌతూ వుంటుంది. దేశం విషయంలోనూ అలానే వుంటుంది. ఒక్కొక్క దశలో ఒక్కో అంశాన్ని నొక్కి చెప్పవలసి రావచ్చు. అంతమాత్రాన లక్ష్యం నుండి వైదొలగినట్లు కాదు. అని ఆమె చెప్పారు.

దారిద్ర్యాన్ని నిర్మూలిస్తే తప్ప దేశం అభివృద్ధి చెందదు. ప్రభుత్వం యీ అవగాహన పెట్టుకొనే పని చేస్తున్నది. మనది చాలా పెద్ద దేశం. మనకు అనేక సమస్యలున్నవి. వాటిలో యే ఒకటి రెండింటినో తీసుకొని వాటిని పరిష్కరిద్దామను కుంటే వీలుపడదు. అన్నిసమస్యలనూ యేకకాలంలోనే పట్టుకోవాలి. అందుకు స్థూలమైన విధానాన్ని నిర్ణయించుకున్నాక, రోజువారీపనిలో, ఎప్పటి కప్పుడు, పరిస్థితినిబట్టి వ్యవహరించే స్వేచ్ఛ ప్రభుత్వానికి వుండాలి అని ఆమె చెప్పారు.

ఈ సభలో రక్షణమంత్రి శ్రీ దినేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ కూడా ప్రసంగించారు

రక్షణ ఖర్చు తగ్గింపు

మద్రాసు, మే 25

10 వేల టన్నుల నెల్లూరు బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్‌నుండి మద్రాసు ఎగుమతి చేసేందుకు కేంద్రప్రభుత్వం ఆమోదించిందని నేడిక్కడ మద్రాసు ప్రభుత్వ ఆహార శాఖ కార్యదర్శి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

మద్రాసు, కేరళకు 10 వేల టన్నుల ఉప్పుడు బియ్యాన్ని దీనికి ప్రతిగా ఎగుమతి చేయనున్నది.

సుప్రీం సోవియట్ ప్రతినిధివర్గం రావల్పిండి రాక

మాస్కో, మే 25

సోవియట్ ప్రభుత్వ ఉపప్రధాని మజరోవ్ నాయకత్వాన సుప్రీం సోవియట్ ప్రతినిధివర్గం ఒక టి పాకిస్తాన్ పర్యటనకు నేడిక్కడి నుండి బయలుదేరి రావల్పిండి చేరింది.

పాక్ జాతీయ శాసనసభ ఆహ్వానంపై ఈ ప్రతినిధివర్గం పాకిస్తాన్‌లో పర్యటిస్తున్నదని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఇండోనీషియా మలేషియాల మధ్య ఒప్పందం

వచ్చేనెలలో జరుగవచ్చునని శ్రీ మాలిక్ ఆశాభావం

జకార్తా, మే 24

ఇండోనేషియా - మలేషియాల మధ్య వివాదానికి, యీ మాసాంతంలో గానీ, లేక తాను జూన్ ప్రారంభంలో సోవియటు యూనియన్ వెళ్లే ముందుగాని పరిష్కారం సాధింపబడవచ్చునని భావిస్తున్నానని ఇండోనీషియా విదేశాంగ మంత్రి శ్రీ అదమ్ మాలిక్ నేడిక్కడన్నారు.

శాంతి సంధానాల నిమిత్తం తాను యీ మాసాంతంలో, మలేషియా విదేశాంగ మంత్రిని బ్యాంకాక్‌లో కలుసుకొనగలనని భావిస్తున్నానని అంటారా వార్తా సంస్థతో ఆయన చెప్పారు.

బ్యాంకాక్ తాను యెప్పుడు వెళ్ళేదీ నిర్ణయింపబడిందని ఆయన అన్నారు. అయితే తేదీ యెప్పుడో చెప్పడానికి తాను నిరాకరిస్తున్నానని, ప్రయాణం వచ్చే శుక్రవారం తర్వాత జరుగవచ్చునని ఆయన అన్నారు.

మలేషియా విదేశాంగ మంత్రి వచ్చే గురువారం బ్యాంకాక్‌కు బయలుదేరి వెళతారని, మలయానిరామెన్ ప్రాంతంలో యీ రోజు ప్రకటించారు. ఇక్కడ థాయిలాండ్, మలేషియా నాయకులు చర్చలు జరుపుతున్నారు.

ఈ వారాంతంలో గానీ, లేక వచ్చే వారం గానీ, మలేషియా, ఇండోనేషియాల విదేశాంగ మంత్రులు యిక్కడ సమావేశం జరుపుకున్నారనీ, ఉభయదేశాల మధ్య వున్న వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి యీ సమావేశం జరుగుతున్నదని థాయిలాండ్ విదేశాంగ శాఖ ప్రతినిధి యంగ్ పోక్‌బున్ బ్యాంకాక్‌లో అన్నారు.

సమావేశం ఉద్దేశం గావడానికి అవకాశాలు బాగా వున్నాయని ఆయన అన్నారు.

రక్షకభక్షకశాఖా? లేక భక్షకభక్షకశాఖా?

రిక్షాలైసెన్సులజారీలో కుంభకోణం

ఒక్కొక్క లైసెన్సు రు. 800 లకు అమ్మబడినట్లు వార్త

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 25

విజయవాడ పట్టణంలో కొత్తగా రిక్షా లైసెన్సులను జారీ చేయటంలో పోలీసుశాఖ ఉన్నతాధికారులు అవలంబించిన అక్రమ పద్ధతులు ఇక్కడ స్థానిక ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఈ రిక్షాలైసెన్సులను రట్టుబెట్టే 'వ్యాపారంలో' పోలీసుశాఖ ఉన్నతాధికారులు కొందరికి బాగా చేయితడి అయినట్లు అనుమానించబడుతున్నది.

ఈ సంవత్సరం ఫిబ్రవరి, మార్చిమాసాలలో విజయవాడ పట్టణంలో సుమారు 200 రిక్షాలకు పైగా కొత్తగా లైసెన్సులు జారీ చేయబడ్డాయి.

చాలకాలంగా రిక్షా లాక్కొని జీవిస్తూ రిక్షాను కొనుక్కోగల స్థోమత కల్గిన రిక్షా డ్రైవర్లు, రిక్షా లైసెన్సుకోసం దరఖాస్తులు పెట్టిన పక్షంలో, రిక్షా లైసెన్సులను ఇచ్చే టప్పుడుఅలాంటివారికి ముందుగాప్రాధాన్యం ఇవ్వాలనే ప్రభుత్వ ఉత్తర్వులు ఈ సందర్భంగాబుట్టదాఖలు చేసి, పట్టణంలోపలుచుట్టుగల్గిన వ్యక్తులకు, అసోసియేషన్‌లకు రిక్షా లైసెన్సులను కట్టబెట్టడం జరిగినట్లు వెల్లడౌతున్నది.

లీలా మహాల్ ప్రాంతంలోనూ, శ్రీ గారపాటి వెంకటేశ్వరరావుకు మరికొంతమందికి అలాగే రిక్షా యజమానుల సంఘాలకు స్వర్గవారుల సంఘాలకు ఈ విధంగా రిక్షా లైసెన్సులు జారీ చేయబడినట్లు తెలియవస్తున్నది. ఈ విధంగా రిక్షాలైసెన్సులు సంపాదించుకున్నవారు రిక్షా డ్రైవర్లకు ఈ లైసెన్సులను ఒక్కొక్కటి రు. 800 లకు అమ్మినట్లు తెలుస్తున్నది. తమకు ఇంత లాభాన్ని చేకూర్చిపెట్టిన పోలీసుశాఖ ఉన్నతాధికారులకు ఆయా వ్యక్తులు కూడా సముచితంగానే 'ప్రతిఫలం' ముట్టజెప్పారు. ఆ విధంగాముట్టజెప్పిన మొత్తం రు.40 చేంచాలా ఉండుండని పట్టణ ముఖ్యులు కొందరు చెబుతున్నారు.

ఈ కుంభకోణం విషయం బయటకు పొక్కించనో మరే కారణంచేతనోగాని, పోలీసుఇన్స్పెక్టరు జనరల్ రిక్షాలైసెన్సుల నిష్పత్తిని అపివేయవలసిందిగా స్థానిక పోలీసుశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారని, తత్ఫలితంగా 200 రిక్షాలైసెన్సులసుమాత్రమే జారీచేయటం జరిగిందని కొందరు చెబుతున్నారు.

రిక్షా డ్రైవర్లు పెక్కుమంది, తాము స్వంతానికి రిక్షాలు కొనుక్కోగలమని, తమకు లైసెన్సులు ఇప్పించమని కోరుతూ దరఖాస్తులు పెట్టివుంటగా, ఆ దరఖాస్తులన్నింటినీ ప్రక్కనపెట్టి, రిక్షాలను నడపటంలో ఎట్టి సంబంధంలేని పురప్రముఖులు కొందరికి ఈ లైసెన్సులు యివ్వటం రిక్షా డ్రైవర్లలో తీవ్ర అసంతృప్తిని రగిల్చినవి.

"విజయవాడలో అగ్నిబాధితులకు హౌసింగ్ సొసైటీచే రు 25 లక్షల అప్పు యిప్పించాలి"

సిమెంటురేకుల ఇళ్లు నిర్మించాలని కమ్యూనిస్టుపార్టీ సూచన

విజయవాడ, మే 25

విజయవాడ అగ్ని ప్రమాదాలలో పెద్ద సంఖ్యలో ఇండ్లు బూడిదపాలైన దృష్ట్యా, మునిసిపాలిటీ ద్వారా గాని, పట్టణంలోని కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీల ద్వారా గాని ప్రభుత్వం రు. 25 లక్షలను మంజూరు చేసి విజయవాడలో ఇండ్ల పునర్నిర్మాణానికి తోడ్పడాలని పట్టణ కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేసింది.

విజయవాడలో అగ్నిప్రమాద నివారణకు ప్రభుత్వం శాశ్వతపథకాన్ని రూపొందించాలని విజ్ఞప్తిచేస్తూ పట్టణకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావుగారు ఈవిధంగా ప్రకటనచేస్తున్నారు.

గత 15 రోజులుగా విజయవాడలో మన్నెన్నుడు కనీసనీ ఎరుగనిరీతిలో అగ్ని ప్రమాదాలు సంభవించి కనీసం 50,000 మంది ప్రజలు కట్టుబట్టలతో బయటపడ్డారు. 120 డిగ్రీల దారుణమైన ఎండ గాడ్పులతో దారితెన్నూ తెలియక అత్యంత దీనాతిదీనమైనస్థితిలోవున్నారు. విజయవాడ చరిత్రలోనే యిది ఘోరమైన హృదయ విదారకమైన సంఘటన. సుమారు 21 మంది పరకు మంటలకు ఆహుతి కావటం మరింత విషాదకరం. దారుణమైన దుర్గతికి గురైన వేలాది శ్రీ పురుషులందు హృదయవారిని తెలుపుతున్నాం. ముఖ్యంగా పేదవారు, కార్మికులు అసంఖ్యాకంగా యీ దారుణ దుస్సంఘటనకు గురైనారు, తిరిగి తమ యిండ్లను పునర్నిర్మించుకొని కనీస కుటుంబావసర వస్తువులను సమకూర్చుకొనుటకు కొన్ని సంవత్సరములకృషి అవసరం అవసరమే. స్థానికంగా పత్రిక సంఘాలు తదితర దాతలు యిచ్చే విరాళాలలోనే అగ్నిబాధితులకు పెట్ట సహాయం జరుగదు.

ఇట్టి దుర్ఘటనలు జరగకూడనికి ప్రతి చేనవిలోనూ అవకాశాలున్నాయి. ప్రతి సంవత్సరం వేలాది పేదప్రజలు యిదే దుస్సంఘటనలకు గురి అవుతున్నారు.

ఇట్టి సంఘటనలు జరగకుండా నివారించడ లేరా? ప్రభుత్వంవారు విజయవాడ ప్రత్యేకతను గుర్తించి ఉన్నతస్థాయిలో నిర్ణయం తీసుకొనిన తప్పక నివారించగలం. ప్రస్తుతం అధికారవర్గాలలో దర్పంలో వున్న సిమెంటు

(మిగతా 6వ పేజీలో)

నూటికి 80 వంతులు దగ్ధమైన కంచికచర్ల గ్రామం పునరుద్ధరణకు ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి విజ్ఞప్తి

విజయవాడ, మే 25

ఘోరమైన అగ్ని ప్రమాదాలకు గురియై, దాదాపు నూటికి 80 వంతుల పరకు సర్వ నాశనమైపోయిన కంచికచర్ల గ్రామాన్ని పునర్నిర్మించడానికి ప్రభుత్వం పెద్దఎత్తున ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తిచేస్తూ, ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడొక ప్రకటన చేశారు.

అగ్నిబాధితుల సహాయార్థం ప్రధాన మంత్రి నిధినుంచి పెద్ద మొత్తం సంపాదించడానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రయత్నించాలని కూడా ఆయన తన ప్రకటనలో సూచించారు.

శ్రీ పిల్లలమర్రి ప్రకటనలోని వివరాలు ఇవి:

కృష్ణాజిల్లా, నందిగామ తాలూకా కంచికచర్ల గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదం గ్రామ జీవితాన్నే కకావికలం చేసింది. గ్రామం పూర్తిగా నాశనమైనదంటే అశ్చర్యం లేదు. కూలీలు, రైతులు, చిన్న చిన్న వ్యాపారస్తులు చర్మకారులు, చాకలి, మంగలి, అతిగాగల వృత్తుల వారంతా పూర్తిగా దెబ్బతిన్నారు. సుమారు 80 వంతులు గ్రామం పూర్తిగా దెబ్బతినిపోయింది. రెండు దాబాలు, వంద పెంకుటిళ్ళు, 3 వందల దొప్ప వాములు 4 పొగాకు గోదాములు పొగాకుతో సహా బాటికిసంబంధించిన ఎనిమిదిపాకలు, నాలుగు గ్రే

సర్వస్వంకోల్పోయిన అగ్నిబాధితులకు గృహ నిర్మాణ పథకాల క్రింద ఆర్థికసహాయం అవసరం

విజయవాడలో అగ్ని నిరోధక పరిశోధనా కేంద్రం అవసరం

కె. యస్. రావు వివరణ

విజయవాడ, మే 24

విజయవాడలో అగ్నినిరోధక పరిశోధనా కేంద్రాన్ని స్థాపించవలసిన అవసరాన్ని గురించి తాను కేంద్రవిద్యామంత్రి శ్రీ వాజ్పాయి వ్రాశానని, కేంద్ర మంత్రి శ్రీ కె. యస్. రావు నేడిక్కడ అన్నారు.

అగ్నిప్రమాదాలను నిరోధించడానికి కట్టుదిట్టమైన చర్యలను ఆశీయ స్థాయిలో అమలు జరపాలని శ్రీ కె. యస్. రావు అన్నారు.

విజయవాడలో అగ్నిప్రమాదాలవల్ల సంభవించిన నష్టం అపారమైనదని ఆయన అన్నారు. కంచికచర్ల అగ్నిప్రమాదంలో పొగాకు గిడ్డంగులు దగ్ధమైపోయాయని, తత్ఫలితంగా కేంద్రప్రభుత్వానికి ఎన్నెత్తు సుంకం ద్వారా రానున్న 40 లక్షల రూపాయల రాబడిపోయిందని అన్నారు.

గృహ నిర్మాణంలో 'అగ్ని నిరోధక' వస్తువులను, పరికరాలను ప్రజలు వాడేటట్టు చూడాలనీ, అవి వారికి చౌకగా లభింపజేయడానికి పరిశోధనలు జరుగవలసిన అవసరం ఉన్నదనీ ఆయన అన్నారు. ఈ విషయంలో డెహ్రాడూన్‌లోని ఫారెస్టు రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ చేసినకృషిని ఆయనవివరించి, అగ్నినిరోధకగడ్డి పెంచడంగా తయారవుతున్నదీ పత్రికావిలేకరులకు ఆయన స్లైడుల ద్వారా వివరించారు.

విజయవాడలోవలెనే రిక్షాలోహాదా ఎండలు తీవ్రంగా వున్నప్పటికీ అక్కడ బస్తీలాలు అనేకంవున్నా అక్కడ అగ్నిప్రమాదాలు సంభవించవని చెబుతూ తాటాకులు ఎక్కువగా మంటలవ్యాప్తికి దోహదంచేస్తాయని ఆయన అన్నారు.

ధూమపానం విసర్జించిన ఆదర్శగ్రామం

జైపూర్, మే 24

రాజస్థాన్ రాష్ట్రంలో బర్మర్ జిల్లాకు చెందిన బలోత్రా పంచాయతీ సమితికి చెందిన పరాలు అనే ఆదర్శగ్రామంలో ఏ ఒక్క వ్యక్తి పొగత్రాగడంలేదు.

గ్రామ పంచాయతీ ప్రోత్సాహంమీద ప్రజలు పొగత్రాగే అలవాటును పూర్తిగా మానివేశారు. బీడీల దురాలాలు పూర్తిగా మానివేశారు. పొగత్రాగడం మానడంవల్ల సాలీనా 60 వేల రూపాయలు మిగులుతుంది.

శ్రీ పిల్లలమర్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

మరేమి మిగులలేదు. గ్రామంలోని పెద్దపెద్ద చెట్లు కూడ తగులబడుటవల్ల వుండటానికి నీడ కూడ లేదు. గ్రామస్థులంతా కాపరాలు పోలాలోను, రోడ్డు మార్జినులందు పెట్టుకొని వున్నారు. వీరిని ఆదుకోటానికి ప్రభుత్వం పెద్దమొత్తాన్ని పూనుకోవాలి. కాని ప్రభుత్వం అలా చేయలేక పోతున్నది. ఇదుగుపొదుగు గ్రామస్థులు శక్తివంచనలేకుండా బియ్యం పోగుచేసి సహాయపడుతున్నారు.

ప్రభుత్వం వారు కుటుంబానికి రు. 30మాత్రమే యిస్తున్నారు. దానికి ప్రభుత్వపు తెలివిమాలిన రూల్సు అడ్డం పెడుతున్నారు. నెలకు రు. 50/- సంపాదించే వారికి, ఎకరం మేరకు పొలంవుంది కాస్తు కర్జేవారికి కనీసము యీ సహాయంకూడా పుట్టుటలేదు. అందువల్ల ప్రభుత్వం తక్షణం ప్రస్తుతం అమలులోవున్న యీ రకమైన రూల్సు రెగ్యులేషనులను మార్చి విరివిగా సహాయం అవసరమైన వారందరకూ అందేటట్లు చూడాలి.

చాలా మంది కుటుంబాలవారు కట్టుగుడ్డలుతప్ప అవస్థ పడుతున్నారు. ప్రజా సంఘాలవారు పాతగుడ్డలనైనా గ్రామగ్రామాలు తిరిగి వసూలుచేసి వారికి అందివ్వాలి. దగ్గర పారెస్టు ఏరియావున్నది. అందులో వెదురు వాసాలు దొరుకుతాయి. వాటిని కొంతమంది కంట్రాక్టర్లకు చౌకగా యివ్వబడినాయి. వాటన్నింటిని యీ గ్రామపునర్నిర్మాణార్థం తరలించాలి. తాటియాకులు, తాటివాసాలుకూడా తిరిగి యివ్వవలసిన అవసరంవుంది. గ్రామంలో పశుగ్రాసంకూడ తగలబడిపోయింది. ప్రభుత్వం యితర ప్రాంతాలనుండి కలప సప్లయి చేయించాలి.

తగులబడిన ప్రాంతాలలో ఇండ్లు పునఃనిర్మించుటకు ఒక పథకం ఆలోచించాలి. డబ్బులేదని చేతులు ముడుచుకుకూర్చుంటే యీ సమస్య పరిష్కారంకాదు. 'లోఇన్‌కమ్' "మిడిల్‌ఇన్‌కమ్" గృహనిర్మాణ పథకాలకు యివ్వబడే మొత్తం యీ కార్యక్రమానికి కేటాయించాలి. గృహవసతి పథకాలకు సహాయపడేటట్లు ప్రభుత్వం దర్యాప్తు తీసుకోవాలి.

తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణ సందర్భాలలో చౌక రకపు యిండ్లను సిమెంటును యిసకతో కట్టించగల్గారు. ఇంజనీర్లయినా, చౌకరకపు యిండ్ల నిర్మాణాన్ని గూర్చి ఆలోచించి, పథకాలు సూచించవలసిన అవసరం వుంది.

ప్రభుత్వం డబ్బులేదని మీనమేషాలు లెక్కించుకూర్చుంటే ప్రజలసుఖమేమిటి. అందుపల్ల అగ్నిప్రమాదాల సందర్భమున ఇండ్లు పోగొట్టుకొన్నవారికి, లోన్-సబ్సిడీ పథకం అమలు జరుపుటకు వెంటనే ప్రణాళికలతో ముందుకు రావలెను. వెంటనే తగువర్యలు తీసుకొని, శాశ్వతపరిష్కారానికి పూనుకోవాలి.

యే టేటా వాటిల్లే అగ్నిప్రమాదాల నివారణకు కొన్ని సూచనలు

(వ పేజీ తరువాయి)

రేకుల సప్లయి పథకాన్ని యింకా విస్తరింపచేసి ప్రస్తుతం అగ్నిప్రమాదానికి గురయిన ప్రాంతాలలో అమలు జరిపించినట్లయితే, అగ్నిప్రమాదాలను పూర్తిగా నివారించలేకపోయినా, చాలావరకు తగ్గించవగలం.

మునిసిపాలిటీ ద్వారానాని, లేదా పట్టణంలోని కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీల ద్వారానాని ప్రభుత్వం రు. 25 లక్షల రూపాలను తక్షణం కేటాయింపు చేసినట్లయితే రు. 250/-మొదలుకొని రు. 500/-ల వరకు యిండ్ల పునర్నిర్మాణం చేసుకునేవారికి సగం ఉచితంగాను, సగం అప్పుగానుయిచ్చి ప్రత్యేక శ్రద్ధతో సిమెంటు రేకులు సప్లయిగనుక గ్యారంటీ చేసినట్లయితే ప్రస్తుతం 5000 యిండ్లవరకు మరల తాటాకు గడ్డికప్పులు లేకుండా చేయవచ్చు. ఇండ్లవారి కిచ్చిన అప్పులను 5 సంవత్సర వాయిదాల మీద తీర్చుకునే సౌకర్యం ఏర్పరచాలి. ఆ ఇచ్చిన అప్పు గ్రాంటులతో తప్పనిసరిగా సిమెంటు రేకుల కప్పు నిర్బంధంగా వేయించాలి. మిగతా గోడలు తడకలు వారి వారి శక్తిననుసరించి ఏర్పాటు చేసుకునే అవకాశం యివ్వవలయును.

అంతేగాదు. పై పద్ధతిమీద పట్టణంలోని మిగతా పూరికప్పులుగల యిండ్ల యజమానులకుగూడ ధనసహాయం చేసినట్లయితే మరొక 5000 యిండ్లకుగూడ యీ సౌకర్యాన్ని విస్తరింప చేయవచ్చు.

పట్టణానికి ప్రాతినిధ్యం వహించు మునిసిపల్ కౌన్సిల్, యిరువురు శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యులు ప్రభుత్వంపై తగు వత్తిడితెచ్చి కనీసం 25 లక్షల కేటాయింపును తక్షణం చేయించుటకు తీవ్రప్రయత్నం చేయవలెనని కోరుచున్నాను.

ఈ సౌకర్యం కల్గించు సప్పుడు ప్రస్తుతం అగ్ని ప్రమాదాలకు గురయి తమ సర్వస్వం కోల్పోయిన పేదవి అడ్డెదారులకు గూడ సౌకర్యం కలిగేలాగున యిండ్లు యజమానులపై అవసరమైన షరతులు విధించే విషయం ఆలోచించాలి.

ఈ సందర్భంలోనే భారీ డాబాలలో యింకా మందు నిలువచేసి పూరిపుట్టలు యీపేరవారి యిండ్ల పరకం క్రింద అప్పు యిస్తేనా ఖచ్చితంగా రేకులు వెయ్యాలని మునిసిపాలిటీ నిర్బంధించవచ్చు. యిండ్లసుధ్య గడ్డివాములు రాటాపు పప్పులు, కట్టెలు, బొగ్గులు అటీలులు లేకుండా సాధ్యమైనంత మేరకు మునిసిపాలిటీ కట్టుదిట్టం చేయాలి.

అన్నిటికి మించి, చాలినన్ని ఫైర్ యింజను, నీటి కుండీలు, ఫైర్ హైడ్రాంటులు సిద్ధపరచి వుంచాలి. అంటే చేసవి కాలపు అవసరాలుగా మునిసిపాలిటీ, ఫైర్ శాఖలు తయారయి వుండాలి.

ఇట్టి ఏర్పాట్లు, నిర్లక్ష్యం చేయడం ద్వారా, ప్రతి చేసవి కాలంలోనూ పట్టణ ప్రజా జీవితంస్తంభించేచందరవస్తసుండి పట్టణాన్ని ప్రజలను కాపాడగలం. ఏటా కాలిపోయిన యిండ్లను ప్రభుత్వం యిచ్చే గ్రాంట్లు తగ్గుతాయి. లక్షలాది రూపాయల అప్పిని రాపాడవచ్చు. చేలాది ప్రజలు నిశ్చింతగా వుండటానికి అవకాశం లభించుకుంది.

విజయవాడ పట్టణ ప్రాముఖ్యతను గుర్తించి ప్రభుత్వానికి ఏటా కోట్లకొలది రూపాయల ఆదాయం పట్టణం నుండి లభించు వాస్తవాన్ని దృష్టిలో వుంచుకొని కేంద్ర ప్రభుత్వ సహాయంతోనైనా రు 25 లక్షల రూపాయల కేటాయించి శాశ్వత అగ్నిప్రమాద నివారణను ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను.

అగ్నిబాధితులైన 'విశాలాంధ్ర' ఉద్యోగుల సహాయార్థం విరాళాలు

నిడదవోలు, మే 23

విజయవాడలో జరిగిన అగ్ని ప్రమాదములో నష్టపడిన విశాలాంధ్ర సిబ్బంది సహాయార్థం డాక్టరు బి. వి. యస్. రాజుగారు తమ మిత్రులవద్ద వసూలు చేసి నిడదవోలు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ టి. వి. రత్నంద్వారా రు. 115/- లను చెక్కును పంపారు. త్వరలోనే మరికొంత సహాయం అందజేయగలనని వాగ్దానం చేశారు.

డాక్టరు యస్. యస్. రాజు, శ్రీ పువగిరి సత్యనారాయణ, శ్రీ పి. యల్. నారాయణ, డాక్టరు బి. వి. యల్. యస్. రాజు, శ్రీ పి. యస్. యస్. రాజు, శ్రీ యం. సత్యనారాయణమూర్తి, శ్రీ పి. వి. ఎ. సత్యనారాయణగార్లు పై విరాళాలు యిచ్చారు.

విజయవాడఅగ్నిబాధితుల సహాయార్థంతిరుపూరు తాలూకా పూలుపూరు గ్రామ యువజన సంఘంవారు శ్రీ రామిశెట్టి క్రిష్ణయ్యగారి ద్వారా రూ. 116-00 లు గుర్లపల్లేరు వాస్తవ్యులు శ్రీ కోట జ్వాలారామయ్యగారు అగ్ని బాధితుల సహాయార్థం రూ. 58-00 లు; విజయవాడ పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యాలయానికి పంపించారు.

కేంద్ర కాంగ్రెసు నాయకత్వంలో రెండువర్గాలు

(1 వ పేజీ తరువాయి)

సన్నిహిత మవుతున్న సూచనలు కన్పిస్తున్నవి.

పోటీనుంచి విరమించుకోవలసిందిగా కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్యను ప్రధాన మంత్రి అనువయులు కోరారని, అయితే, సంజీవరెడ్డిని తాను దిక్కరించగలనని నిరూపించుకోవడానికి ఆయన పోటీనుంచి తప్పుకొనలేదని తెలుస్తున్నది. ఆంధ్రకు చెందిన ఓట్లను శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య ఇద్దరు ఇంచుమించు చెరిసగం పంచుకొన్నారు.

కాంగ్రెసు సెంట్రల్ ఎలెక్షన్ కమిటీలో ఇప్పుడు సరిసమానబలం గల్గిన రెండు ప్రత్యర్థివర్గాలు ఏర్పడినట్లు చెప్పవచ్చునని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాంగ్రెసు అధ్యక్షుల నిర్ణయంలో కేంద్ర ఎలెక్షన్ కమిటీ స్థూలంగా ఈ క్రింది విధంగా చీలవచ్చు.

కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్, ప్రధాని ఇందిరాగాంధి, రక్షణమంత్రి చవాన్, ఇరిగేషన్ మంత్రి ఫక్రుద్దీన్ అహ్మద్, డి. పి. మిశ్రా, జి. ఎమ్. సాదిక్ ఒక వర్గంగాను, నూర్జీదేశాయ్, ఎస్. కె. పాటిల్, సి. బి. గుప్తా, అతుల్య ఘోష్, సంజీవరెడ్డి, రామ్‌సుభగసింగ్ ఒక వర్గంగాను ఏర్పడతారు. కాగా, 13 వ సభ్యుడు శ్రీ జగజీవన్‌రామ్ గోడమీద పిల్లి వాటంగా వ్యవహరించవచ్చు.

దీనినిబట్టి కాంగ్రెసు అధ్యక్షుల నిర్ణయంలో చెప్పుకోదగ్గ మార్పులు పుండవనే అనుకోవచ్చు. యథాతథస్థితి కొనసాగవచ్చు.

కేరళలో ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘంలో చీలిక

తిరువనంతపురం, మే 24

కేరళ ప్రభుత్వం యిటీవలచేసిన వేతనాల పునర్నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళన చేయడానికి, వివిధ యస్. జి. వోల సంస్థలలో యేర్పడిన సమన్వయ కమిటీ నుండి ఉపసంహరించుకొనడానికి కేరళ ఎన్. జి. వోల సంస్థ రాష్ట్ర కార్యవర్గ కమిటీ నేడిక్కడ జరిగిన సమావేశంలో నిశ్చయించింది.

ఈ కమిటీ నేడొక తీర్మానం చేస్తూ యీ నెల 24 న జరుగవలసిన సమ్మెను సమన్వయ కమిటీ విరమించి, కోర్కెలు సాధించడానికి ఫెడరేషన్ స్వంత నాయకత్వాన రాజ్యాంగ బద్ధమైన కార్యక్రమాలను అనుసరించాలన్న నిర్ణయం చేసిన కారణంగా యీ ఉపసంహరణ జరుగుతున్నదని తెలియచేసింది.

యస్. జి. వోల వేతనాలను శాస్త్రీయ ప్రాతిపదికపై పునర్నిర్ణయించి ఆలోచించడానికి, వివిధ రాజకీయపార్టీలు, ప్రభుత్వమూ, యస్. జి. వోల సంస్థతోనూ ఒక అనధికార సంఘాన్ని యేర్పాటుచేయాలని యీ కమిటీ కోరింది.

ఏర్పాటు చేయనున్న యీ కమిటీకి అధ్యక్షుడుగా, తిరువాన్కూరు దేవస్థానం బోర్డు వేతనాల స్కేళ్ళను పునర్నిర్ణయించిన కమిటీకి నాయకత్వం వహించిన శ్రీ కాన్కాడ్ పద్మనాభ పిళ్ళైను పుంచాలని యీ కమిటీ కోరింది.

సంక్షేమ పథకాలకు పారిశ్రామికుల సహకారం

కామరాజ్ విజ్ఞప్తి

బొంబాయి, మే 24

దేశ ఆర్థిక విధానాన్ని అభివృద్ధిచేసే ప్రభుత్వ పథకాలకు, పారిశ్రామికదారులు, ఇతర వ్యాపారవర్గాలు, ప్రజలు సహకారం యివ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

భారత వాణిజ్య మండలివారు తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ శ్రీ కామరాజ్ ప్రజల జీవనపరిస్థితులను మెరుగుపరిచే చేయడానికి తాము, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు. శ్రీ కామరాజ్ తమిళంలో ప్రసంగిస్తూ దేశపరిస్థితులను గురించి వివరించారు.

వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ రాయనాడ పోదార్ ప్రసంగిస్తూ ఉత్పత్తి చేయడానికి అడ్డువస్తున్న కంట్రోల్‌లాంటి పథకాలను ప్రభుత్వం యెత్తివేయగలదని భావిస్తున్నానని అన్నారు.



చిన్న పిల్లల పుస్తకాలు

1.	తిమూరు అతనిదళం		పేజీలు 83	రూ. 1-10
2.	బొమ్మల కథలు	ఎ. రాడ్‌లావ్	48	0.75
3.	చుక్ గెక్ అన్న దమ్ములు	ఆర్. గ్రిడర్	50	1.25
4.	చిన్నారి కోడిపుంజు - బంగారి మేని గొను	అ. ని టాల్‌స్టాయ్	22	0.40
5.	ఇచేం పిట్ట	వి. సుతీయేవ్	28	0-45
6.	వేర్వేరు చక్రాలు	"	16	0 30
7.	ఎవరు మ్యావ్ అన్నారు ?	"	16	0-30
8.	మూడు ఎలుగులు	లియో టాల్‌స్టాయ్	24	0-40

పోస్టేజి అదనం ! ఎతులకు !

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్

ADMARK

నేడే మ్యాట్నీతో గొప్ప ప్రారంభం !

నవరంగ్ - విజయవాడ

రోజూ 3 ఆటలు ఆదివారం ఉదయం 9 ఆట కూడ కలదు

ఓ. యస్. యస్. 117

మిషన్ ఫర్ ఎ కిల్లర్

(ఈస్ట్‌మన్ కలర్ - ఫ్రాంస్కోప్)

—హుడా ప్రొడక్షన్స్ రిలీజ్

మీరు విశాఖ పట్టణమునకు విచ్చేసినపుడు ఆధునిక సౌకర్యములు కల "హోటల్ పూర్ణ"కు దయచేయండి.

Suvarna

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కొడిగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ముద్రణ ప్రెస్, విజయవాడ-4. ప్రధాన సంపాదకులు ఏటుకూరి బలరామమూర్తి.